మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# ప్రజావాణి కార్యక్రమానికి అధికారులు విధిగా హాజరు కావాలి...

**ప్రజావాణిలో వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలి....**

**ప్రజావాణి హాజరు కాని జిల్లా అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ...**

**విద్యార్థులు ప్రేరణ తరగతులకు హాజరయ్యే విధంగా చూడాలి....**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్...**



ఫిర్యాదు దారుల నుండి ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి,ఫిబ్రవరి 19,ప్రభాతవార్త :** ప్రజావాణిలో తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఒక నమ్మకంతో ఫిర్యాదు దారులు వస్తారని వారి నమ్మకాలను నిలబెట్టే విధంగా జిల్లా అధికారులు అందరూ పరిష్కరించేందుకు సిద్ధంగా ఉండాలని కలెక్టర్ సూచించారు.సోమవారం ఉదయం ఐడిఓసి ప్రజావాణి హాల్లో జిల్లా కలెక్టర్ పౌరుల నుండి వచ్చిన ప్రజావాణి అర్జీలను అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వర్ అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం నగేష్‌తో కలిసి స్వీకరించారు.వచ్చిన ప్రజావాణి అర్జీలను సంబంధిత జిల్లా అధికారులు తక్షణమే స్పందించి పరిష్కరించాలని ఆదేశించారు. నేడు మొత్తం 51 ప్రజావాణి అర్జీలు వచ్చినట్లు తెలిపారు.ప్రజావాణి హాజరు కాని జిల్లా అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాల్సిందింగా ఆదేశించారు.పదవ తరగతి విద్యార్థులకు ఫిబ్రవరి 22వ తేదీన స్థానిక సురవరం ప్రతాప రెడ్డి టౌన్ హాల్లో ప్రేరణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు.10వ తరగతి చదువుతున్న ప్రభుత్వ పాఠశాలలు,సంక్షేమ శాఖల వసతి గృహాల విద్యార్థులు అందరూ ప్రేరణ తరగతులకు హాజరయ్యే విధంగా చూడాలని సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్,అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం నగేష్,ఆర్‌డిఓ పద్మావతి,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# పిల్లలను ఎత్తుకెళ్లే ముఠాలు ఏమీలేవు..

**- ఇప్పటివరకు అలాంటి ఫిర్యాదులు అందలేదు**

**- సీసీ కెమెరాలన్నీ పనిచేస్తున్నాయి - జడ్చర్ల సీఐ ఆదిరెడ్డి వెల్లడి**



**మహబూబ్‌నగర్‌బ్యూరో,ఫిబ్రవరి19,ప్రభాతవార్త:** పిల్లలను ఎత్తుకెళ్లే ముఠాలు సంచరిస్తున్నట్లు సోషల్ మీడియాలో వస్తున్న వార్తల విషయంలో ఎలాంటి వాస్తవం లేదని, అలాంటి ఫిర్యాదులు కూడా ఎక్కడ నమోదు కాలేదని జడ్చర్ల సీఐ ఆదిరెడ్డి తెలిపారు. సోమవారం ఆయన వార్త ప్రతినిధితో మాట్లాడారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ జడ్చర్ల, బూరెడ్డిపల్లి, గంగాపూర్ ప్రాంతాల్లో కూడా వందశాతం సీసీ కెమెరాలు పని చేసేలా చేశామన్నారు. ప్రతి గంటకు ఓ సైబర్ క్రైం జరుగుతుందని ప్రజల్లోనే మార్పు రావాలన్నారు. పోలీస్‌శాఖ తరఫున ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.సైబర్ క్రైం ఫిర్యాదులకు పోలీస్‌స్టేషన్‌లో కానీ,1930 టోల్‌ఫ్రీకి ఏర్పాటు చేయాలని సూచించారు.పోక్సో చట్టంపై విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన ఉండాలని పాఠశాలల్లో అవగాహన కల్పిస్తామన్నారు. రోడ్డు నిబంధనలు తప్పనిసరి పాటిస్తే యాక్సిడెంట్లు చాలా వరకు తగ్గుతాయన్నారు. అక్కడక్కడ చిన్నపిల్లలను ఎత్తుకెళ్లే ముఠా సభ్యులంటూ గ్రామాల్లో దేహశుద్ధి చేస్తున్నారని కానీ వారి ఆధార్ కార్డుల ప్రకారం విచారణ చేస్తే అందులో నిజం లేదని తెలిసిందన్నారు. ఎవరైనా అపరిచిత వ్యక్తులు కనిపిస్తే అనుమానంగా ఉంటే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడుపడం, అతివేగం వల్లే ఎక్కువ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని వాహనదారులు అప్రమత్తంగా ఉండాలన్నారు.

# దేవాలయాల టూరిజానికి ప్రాధాన్యత

**జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్న మంత్రి, ఎమ్మెల్యేలు**



అమ్మవారిని దర్శించుకున్న మంత్రి ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు

**అలంపూర్ ఫిబ్రవరి19 ప్రభాతవార్త:** రాష్ట్రంలోనే ఏకైక శక్తి పీఠంగా విరాజిల్లుతున్న జోగులాంబ అమ్మవారి ఆలయాన్ని ఆధ్యాత్మిక విలువలు పెంపొందిస్తూ పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దుతామని అబ్కారీ శాఖ పర్యాటకశాఖమంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం జోగులాంబ అమ్మవారి బాల బ్రహ్మేశ్వర స్వామి వారి ఆలయాలను అదేవిధంగా దర్గాను మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మంత్రికి ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అమ్మవారి దర్శనం అనంతరం వేద ఆశీర్వచనం అందించారు. మంత్రికి ఆలయ అధికారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ జోగులాంబ ఆలయంతో పాటు రాష్ట్రంలోని పలు ప్రాచీన ఆలయాల పునరుద్ధరణ, మౌలిక సదుపాయాలు కల్పన కోసం సీయం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, టెంపులన టూరిజానికి ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ స్కీంలో భాగంగా చేపట్టిన పనులు ఇంకా కొన్ని పెండింగులో ఉన్నాయని, త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. భక్తుల సౌకర్యాల నిమిత్తం చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకల సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు మేఘారెడ్డి, వంశీకృష్ణ, రాజేశ్‌రెడ్డి, ఢిల్లీలో రాష్ట్రప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి డా.మల్లు రవి , మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్, జడ్పీ ఛైర్మన్ సరిత జిల్లా కలెక్టర్ సంతోష్ , ఎస్పీ రితిరాజ్, ఈఓ పురేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అంబులెన్స్‌లో ప్రసవం.. మగబిడ్డకు జన్మనిచ్చిన తల్లి



**నారాయణపేట ప్రతినిధి, ఫిబ్రవరి19 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం కానుకుర్తి గ్రామానికి చెందిన శివమ్మ నొప్పులతో బాధపడుతూ తన నాలుగో కాన్పు నిమిత్తం ధన్వాడ అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చింది. సమాచారం అందుకున్న అంబులెన్స్ సిబ్బంది వెంటనే గ్రామానికి చేరుకుని ఆసుపత్రికి చేరుకునే క్రమంలోనే మధ్యలో పురిటి నొప్పులు ఎక్కువగా రావడంతో టెక్నీషియన్ సహాయంతో అంబులెన్స్‌లోనే తాను మగబిడ్డకు పురుడు పోశారు. వారి వెంటనే నారాయణపేట జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్, పేషంట్ బంధువులు, అంబులెన్స్ సిబ్బంది ఉన్నారు.

# గత ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకుపోవాలి..

**రాబోయే పార్లమెంటు ఎన్నికలలో భారీ మెజార్టీతో గెలిపించాలి**

**కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తుంది**

**ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**

**నడిగడ్డ నుంచి పార్లమెంటరీ అభ్యర్థికి అత్యధిక మెజార్టీ ఇచ్చాం**

**జెడ్పి ఛైర్ పర్సన్ గద్వాల నియోజకవర్గ ఇంచార్జి సరిత**

**కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంకు హజరైన మంత్రి జూపల్లి,**

**మల్లురవి పార్లమెంటు పరిధిలోని ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు**



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి



సమావేశంలో పాల్గొన్న నాయకులు

**గద్వాల ప్రతినిధి ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** రాబోవు పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నాగర్‌కర్నూల్ పార్లమెంటు ఎన్నికల సన్నాహక సమావేశాన్ని గద్వాల నియోజకవర్గం, పట్టణంలోని సిఎన్‌జి ఫంక్షన్ హాల్లో జెడ్పిచైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత అధ్యక్షతన ముఖ్య నాయకులు, కార్యకర్తలతో భారీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి జూపల్లి కృష్ణారావు , మల్లు రవి ఢిల్లీ అధికార ప్రతినిధి పార్లమెంటు పరిధిలోని ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. నాగర్‌కర్నూల్ పార్లమెంటు ఎన్నికల సందర్భంగా గద్వాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు విస్తృత స్థాయి సమావేశంను ఏర్పాటు చేసి నాగర్‌కర్నూల్ పార్లమెంటు ఎన్నికలలో భాగంగా ఎన్నికల్లో ఎలా ముందుకు పోవాలో నాయకులు ప్రసంగించారు. ముఖ్య అతిథులు ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ రాబోవు పార్లమెంటు ఎన్నికల్లో మనమందరం కలిసికట్టుగా పనిచేసి మన పార్లమెంటు నియోజకవర్గం నుండి ఘన విజయాన్ని సాధించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ బీదల పార్టీ, అభివృద్ధి వైపు నడిపించే పార్టీ గనుక అందరూ కూడా పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెసన పార్టీకి ఓటు వేసి ఘనవిజయం సాధించాలని ఆయన అన్నారు. గద్వాల అలంపూరు కూడా పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఘనవిజయం సాధించాలని ఆయన అన్నారు. గద్వాల అలంపూర్ నియోజకవర్గాలలో అభ్యర్థులు ఎవరు కూడా అధైర్యపడకండి అని ఈ ప్రాంతానికి అభివృద్ధి సంక్షేమ ఫలాలు ఎక్కువగా అందించే విధంగా కృషి చేస్తానని నాయకులు, కార్యకర్తలు ఎవరు కూడా అధైర్యపడకుండా ఉండవని రాబోయే పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించాలని నెక్స్ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గద్వాల నియోజకవర్గం నుండి సరితకు మంచి అవకాశాలు ఉన్నాయని అలంపూర్ నుంచి సంపత్ కుమార్‌కు అవకాశాలు ఉన్నాయని ఎవరు కూడా అధైర్యపడకుండగా రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో అందరూ కలిసికట్టుగా చురుకుగా పనిచేసి మన అభ్యర్థిని లక్ష 50 వేల మెజార్టీతో గెలిపించాలని మంత్రి జూపల్లి నాయకులకు కార్యకర్తలకు తెలిపారు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం చాలా దుర్మార్గంగా వ్యవహరించిందని ఇప్పటివరకు ఏ ప్రభుత్వాన్ని చూడలేదన్నారు. బంగారు తెలంగాణ అంటూ ఎనిమిది లక్షల కోట్ల అప్పును బంగారు పళ్లెంలో ఇచ్చి వెళ్లిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు. గత ప్రభుత్వం దుర్మార్గ పాలనలో 68 కోట్లు ప్రతి నెల మిత్తి కట్టవలసి వస్తుందని విమర్శించారు. కాబట్టి రాబోయే పార్లమెంటు ఎన్నికలలో ప్రతి ఒక్కరు చురుకుగా పాల్గొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని అందరికి ఈ పార్లమెంటు ఎన్నికలు భవిష్యత్తుకు పునాదులు అన్నారు. ఈ సందర్భంగా జెడ్పిచైర్‌పర్సన్ కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత మాట్లాడుతూ గడిచిన పదేళ్లలో కెసిఆర్ నియంత పాలన చేసి రాష్ట్రాన్ని లూటీ చేసి కోట్ల రూపాయలు దండుకున్నారని బిఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించారు. పదేళ్ల బిఆర్‌ఎస్ పాలనలో విసుగు చెందిన రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారని, రేపు జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో కూడా మీ అమూల్య ఓటును కాంగ్రెస్ పార్టీ గుర్తుపై వేసి కేంద్రంలో రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ పర్యాటక శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు ఉమ్మడి జిల్లా మాజీ జడ్పిచైర్ పర్సన్ బండారి భాస్కర్, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేశ్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే మెగారెడ్డి, ఎఐసిసి కార్యదర్శి మాజీ శాసనసభ్యులు డా.సంపత్‌కుమార్, ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదార్ రెడ్డి, ఢిల్లీ అధికార ప్రతినిధి మల్లురవి, మాజీ మంత్రి చిన్నారెడ్డి, బండ్ల చంద్రశేఖర్ రెడ్డి, గంజిపేట్ శంకర్, నల్లారెడ్డి, మధుసూదన్ రెడ్డి, ఇసాక్, బల్గెరనారాయణరెడ్డి, బండ్ల రాజశేఖర్ రెడ్డి, శేక్షవాలి, గంజిపేట్ తిమ్మన్న, డిటిడిసి నరసింహ, తుమ్మల నరసింహ, ఎల్లప్ప, నాగేంద్ర యాదవ్, భాస్కర్ యాదవ్, అల్వాల రాజశేఖర్ రెడ్డి, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, దినేశ్, తాలూకా ఆయా మండలాల అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు ఇతర నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జడ్‌పి చైరన్ సరిత

# పీయుకు రూ.100కోట్లు మంజూరు..!

**సీఎంతో చర్చించి మరో 100 కోట్లు వచ్చేలా కృషి చేస్తాం**

**ప్రపంచానికి ధీటుగా మన పిల్లలను తయారు చేద్దాం**

**మీడియా సమావేశంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి**

**పాల్గొన్న పియు విసి లక్ష్మీకాంత్ రాథోడ్**



మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి, వేదికపై విసి లక్ష్మీకాంత్ రాథోడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :** పోటీ ప్రపంచంలో పాలమూరు విద్యార్థులను ప్రపంచానికి ధీటుగా తయారు చేద్దామని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డిఅన్నారు. 2012,14 సమయంలో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిపడుతున్న సమయంలో నాటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డిని, నాటి రాష్ట్ర మంత్రి డికె అరుణను కలిసి పాలమూరు విశ్వ విద్యాలయం ఆవశ్యకతను వివరించి కనీసం అవసరాలకు సంబంధించి హాస్టల్, తరగతి గదుల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయడంలో నాడు ఒక టీం వర్క్‌గా ఎలాంటి భేషజాలకు పోకుండా మహబూబ్‌నగర్ విద్యార్థుల భవిష్యత్తుకు పార్టీలు అడ్డు కారాదని అందరిని కలుపుకుని కొంత అభివృద్ధి చేసుకోవడం జరిగిందన్నారు. రూసా నుండి మంజూరైన రూ. 100 కోట్లు పాలమూరు యూనివర్సిటీకి ఆక్సిజన్ లాంటిదని, వెనుకబడిన పాలమూరు జిల్లాకు పెద్దమొత్తంలో నిధులు మంజూరు కావడం మహబూబ్‌నగర్ జిల్లా విద్యార్థులకు ఎంతో మేలు చేకూరుతుందని చెప్పారు. అంతేకాదు రాష్ట్ర ప్రభుత్వం నుంచి మౌలిక సదుపాయాల కల్పన కోసం 20 కోట్లు కూడా మంజూరు చేశామన్నారు. దీంతో పాలమూరు విశ్వవిద్యాలయానికి మంచి రోజులు రాబోతున్నాయని ఆయన చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ప్రధానంగా విద్యపైన అధికంగా శ్రద్ధ పెడుతుందని ఆయన చెప్పారు. అందులో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చర్చించి ఈ విశ్వ విద్యాలయానికి 50 నుంచి 100 కోట్లు నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని, పాలమూరు యూనివర్సిటీలో పిజిలో రాబోయే రోజుల్లో అవసరమైన సైన్స్, కంప్యూటర్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానికల్ లాంటి ఎన్నో కొత్త ఫీచర్లతో పిజి సబ్జెక్టులను అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తానని, రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, కేంద్ర ప్రభుత్వంలో ఉన్న పెద్ద నాయకులను, విద్యాశాఖ మంత్రిని కలిసి అధిక మొత్తంలో నిధులు మంజూరు చేసేందుకు ప్రయత్నాలు చేస్తామని ఆయన చెప్పారు. మన పాలమూరు యూనివర్సిటీ నుంచి గొప్ప గొప్ప ఆవిష్కర్తలను ప్రపంచానికి పరిచయం చేయాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పాలమూరు యూనివర్సిటీ నుంచి మంచి స్కాలర్స్ తయారు కావాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొ॥ ఎల్‌బి లక్ష్మీకాంత్‌రాథోడ్, రిజిస్ట్రార్ ప్రొ॥ పిండి పవన్‌కుమార్, వివిధ శాఖల ప్రిన్సిపాల్స్ డా. చంద్రకిరణ్, డా. సుజాత, డా. బషీర్ అహ్మద్, డా. రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నమో వెంకటేశ.. నమో తిరుమలేశ..!

**-మన్యంకొండ బ్రహ్మోత్సవాలు ప్రారంభం**

**-కోటకద్ర నుండి గుట్టపైకి స్వామివారు**

**-భక్తిపారవశ్యంతో పులకించిన కోటకద్ర**

**-తరలివస్తున్న భక్తులు**



**దేవరకద్ర,ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు సోమవారం అంగరంగా వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా దేవస్థానం సమీపంలోని కోటకద్రలో ఉన్న అళహరి వంశీయుల ఇంటి వద్ద స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో పెద్దఎత్తున స్వామివారి ఊరేగింపు కార్యక్రమాన్ని సాంప్రదాయ రీతిలో ఘనంగా నిర్వహించారు. సన్నాయి వాయిద్యాలు,పురోహితుల వేదమంత్రాలు,భక్తుల హరినామశ్మరణల మధ్య స్వామి వారి ఊరేగింపు ముందుకు కదిలింది. గ్రామ పురవీధుల గూండా స్వామి వారిని శోభాయమానంగా అలంకరించిన పల్లకిలో ఊరేగించారు. ఈ సందర్భంగా స్వామివారు అలంకరణలో భక్తకోటికి దర్శనమిచ్చారు. ఈ ఊరేగింపుకు గ్రామస్థులు ఘనంగా స్వాగతం పలికారు. అడగడుగున నీరాజనాలు పలికారు. మహిళల బొడ్డెమ్మలు,భక్తుల కోలాటాలు, భజనలు చేస్తు ఈ ఊరేగింపులో పాల్గొన్నారు. దీంతో కోటకద్ర భక్తిపారవశ్యంతో పులకించిపోయింది. పల్లకిలో స్వామివారు కాగడాల వెలుతురులో ధగధగ మెరసిపోతు భక్తుల పూజలు అందుకొన్నారు. కోటకద్ర నుండి స్వామివారిని 6కిలోమీటర్ల దూరంలో ఉన్న మన్యంకొండ గుట్టపైకి తీసుకెళ్ళి ప్రత్యేక పూజల నిర్వహించి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఉత్సవాల ప్రారంభం సందర్భంగా అభిషేకాలు,అర్చనలు తదితర పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో హాజరై స్వామివారికిపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్, ఈఓ శ్రీనివాసరాజు,ప్రధానపూజారులు రాజేశ్,నరసింహ్మయ్య,పాలకమండలి సభ్యులు,పర్యవేక్షకుడు నిత్యానందచారి,పూజారులు, దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**స్వర్ణాలంకరణలో స్వామివారి దర్శనం..**

బ్రహ్మోత్సవాల సందర్భంగా మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారిని వివిధ రకరకాల బంగారు ఆభరణాలు,పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. గర్భగుడిలో స్వర్ణాలంకరణలో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. హారతి దీపాల వెలుతురులో కనిపించిన స్వామివారి సుందర దృశ్యాన్ని చూసి భక్తులు తన్మయం చెందారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా మన్యంకొండ దిగువకొండ,తేరుమైదానం వద్ద వివిధ రకాల తినుబండారాలు,ఆటవస్తువులు,వంట వస్తువుల దుకాణాలు వెలిశాయి. ఈ సందర్భంగా స్వామివారి ఉత్సవాలను పురస్కరించుకొని వివిధ ప్రాంతాలనుండి భక్తులు మన్యంకొండకు రావడం ప్రారంభమైంది. స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులు దాసంగాలతో స్వామివారికి నైవేధ్యాలు సమర్పించారు. తలనీలాలు సమర్పించి తమ మొక్కులు తీర్చుకొన్నారు. ఉత్సవాల సందర్భంగా దేవస్థానాన్ని రంగురంగుల విధ్యుత్‌భల్బుల అలంకరించారు. దేవస్థానం స్టేజి వద్ద నున్న ఆర్చిని కూడ విధ్యుత్‌భల్బులతో అలంకరించారు. ఘాటురోడ్డులో రాత్రి వేళ భక్తుల ఇబ్బందులు కలుగకుండా లైట్లను ఏర్పాట్లు చేశారు.

# కలియుగంలో జన్మించిన కారణజన్ముడు సేవాలాల్ మహారాజ్..

**- గిరిజనుల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది...**

**- సంత్‌సేవాలాల్ జయంతికి రూ.2కోట్లు కేటాయించిన ప్రభుత్వం**

**- సేవాలాల్ ఆశయ సాధనకు కృషి చేద్దాం...**

**- ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు**

**- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త:**కలియుగంలో జన్మించిన కారణ జన్ముడు సేవాలాల్ మహారాజ్ అని, ఆయన ఆశయ సాధనకు కృషి చేద్దామని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో గిరిజన సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కట్టుబడి ఉందని, సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల కోసం గత ప్రభుత్వం రూ.కోటి కేటాయించిందని, కాంగ్రెస్ ప్రభుత్వం రూ.2కోట్లు కేటాయించిందన్నారు. కల్వకుర్తి పట్టణంలో గిరిజనభవన్ వద్ద సంతుసేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని కల్వకుర్తి పట్టణంలో గిరిజనులు పెద్ద ఎత్తున సేవాలాల్ మహారాజ్ ర్యాలీని నిర్వహించారు.అంతకుముందు కల్వకుర్తి పట్టణంలోని పాలమూరు చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి జెడ్పీవైస్‌చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్,కల్వకుర్తి మాజీసర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్,గిరిజనసోదరులతో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించి ర్యాలీగా గిరిజన భవన్ వద్దకు చేరుకొని సంతు సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సేవాలాల్ జయంతిని రాష్ట్రప్రభుత్వం పండుగగా గుర్తించిందని,సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం గిరిజనులు ఆర్థికంగా,సామాజిక,రాజకీయంగా ఎదిగేందుకు కృషిచేస్తుందన్నారు.ప్రతి గిరిజన తండాల్లో గ్రామ పంచాయతీ భవనాలు,సీసీరోడ్లు,డ్రైనేజీ వ్యవస్థకోసం నిధులు మంజూరు చేస్తానన్నారు. పట్టణంలో గిరిజన భవన్ కోసం గతంలో తాను ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు ఇచ్చిన నిధులు పూర్తిగా మంజూరు చేయలేదని, అసంపూర్తిగా ఉన్న భవనం కోసం ప్రహరిగోడ కోసం త్వరలోనే రూ.15లక్షల నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం భోగ్ బండర్ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనునాయక్, కాంగ్రెస్ నాయకులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి,శ్రీకాంత్‌రెడ్డి,చంద్రకాంత్‌రెడ్డి, గుమ్మకొండ రాములు, డాక్టర్ శివరాం, హన్మనాయక్, రమేష్‌నాయక్, నాగులునాయక్, దేవీలాల్ చౌహాన్, సోమ్లనాయక్, రాము, నిరంజన్, ఆయా తండాల గిరిజన సోదరులు తదితరులు ఉన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలి..

**డిపార్ట్‌మెంట్‌లు సమన్వయంతో పనిచేయాలి**

**పరీక్షా కేంద్రాల్లో అన్ని మౌలిక వసతులు సిద్ధం చేసుకోవాలి**

**సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి సమన్వయ సమావేశం**

**జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్**



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** మార్చి 18 నుండి ప్రారంభం కానున్న పదవతరగతి పరీక్షలు ఫిబ్రవరి28నుండి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ పరీక్షలను వనపర్తి జిల్లాలో పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. సోమవారం ఉదయం ప్రజావాణి హాల్లో పదవతరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహణపై జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 28 నుండి మార్చి 16వ తేది వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు ఉంటాయని, మార్చి 18వ తేది నుండి పదవతరగతి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు లైన్ డిపార్ట్‌మెంట్‌లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లో అన్ని మౌలిక వసతులు సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. సరిపడాబెంచీలు, సిసి కెమెరాలు, తాగునీరు, విద్యుత్ లైట్లు, మరుగుదొడ్లు శుభ్రంగా ఉంచటం, పరిసరాలు పరిశుభ్రంగా చేయించుకోవడం, ప్రథమ చికిత్స వంటి అన్ని మౌలిక వసతులు ఉండాలని ఆదేశించారు. ప్రశ్నపత్రాల కస్టడీ సెక్యూరిటీ రూమ్, ఉదయం నిబంధనల మేరకు ప్రశ్న పత్రాల తరలింపు, సిసి కెమెరాల ముందు మాత్రమే ప్రశ్న పత్రాలు తెరవడం వంటి జాగ్రత్తలు ముందస్తుగా చేపట్టాలని సూచించారు. పరీక్షలు నిర్వహించే సమయంలో జిరాక్స్ సెంటర్‌లు మూసి ఉంచాలని, 144 సెక్షన్ అమలు చేయాలని సూచించారు. పరీక్షల సమయంలో విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా సమయానికి ఆర్టీసీ బస్సులు నడపాలని సూచించారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని, ఎట్టి పరిస్థితుల్లో చిట్టిలు, మాల్ ప్రాక్టీస్ నడవటానికి వీలు లేదన్నారు. నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. మున్సిపాలిటీ, గ్రామ పంచాయితీ అధికారులు పరీక్ష కేంద్రాల వద్ద పారిశుద్ధ్యం పై బాధ్యతలు తీసుకోవాలని ఆదేశించారు. ఫిబ్రవరి 28 నుండి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ పరీక్షకు వనపర్తి జిల్లాలో మొదటి సంవత్సరం 6576 మంది విద్యార్థులు, 5881 ద్వితీయ సంవత్సరం విద్యార్థులు వెరసి 12457 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు 25 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఇద్దరు సిట్టింగ్ స్క్వాడ్ , ఒక ఫ్లయింగ్ స్క్వాడ్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మార్చు 18 నుండి ప్రారంభం కానున్న పదవతరగతి పరీక్షలకు 6906 మంది రెగ్యులర్ విద్యార్థులు 63 మంది ప్రైవేట్ విద్యార్థులు ఈసారి పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు 35 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. ముగ్గురు ఫ్లయింగ్ స్క్వాడ్ లను నియమించినట్లు తెలిపారు. విద్యార్థులకు చెకింగ్ పకడ్బందీగా చేయటం, మాల్ ప్రాక్టీస్ జరగకుండా తగు జాగ్రత్తాలు తీసుకోవాలని సూచించారు. వేసవి కాలంలో పరీక్షలు జరుగుచున్నందున తాగునీరు, ప్రథమ చికిత్సలలో సరిపడా ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం జరగాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నాగేశ్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన వనపర్తి ఎమ్మెల్యే



**వనపర్తి టౌన్ ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** వనపర్తి పట్టణంలో 25వ వార్డుకు చెందిన కాగితాల సుభాష్ మరణించడం జరిగింది. వార్డు కౌన్సిలర్ లక్ష్మీ రవి యాదవ్ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి సమాచారం ఇవ్వగా మరణించిన కాగితాల సుభాష్ కుటుంబానికి 5000రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు వీర్ల విజయ్ చందర్ వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేశ్ ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ 25వ వార్డు అధ్యక్షులు రఘు యాదవ్ శశాంక్ సాగర్ సంగ అందరు కలిసి మరణించిన కాగితాల సుభాష్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇవ్వడం జరిగింది.

## అన్నాసాగర్‌లో శివస్వాముల మహా పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎంఆర్..!!



**భూత్పూర్,ఫిబ్రవరి 19,ప్రభాతవార్త :** భూత్పూర్ మండలం అన్నాసాగర్‌లో మండల దీక్షలు చేపట్టిన శివస్వాములు సోమవారం నిర్వహించిన మహా పడిపూజ కార్యక్రమంలో శివస్వాములు ఆహ్వానం మేరకు దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్‌రెడ్డి అన్నాసాగర్‌కు చేరుకుని మహా పడిపూజలో పాల్గొని మహేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.శివస్వాములు నిర్వహించిన మహామంగళ హారతిని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, భూత్పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్‌తో పాటు నాయకులు నర్సింహ్మారెడ్డి,గోవర్ధనగౌడ్,లిక్కి విజయ్‌గౌడ్,దెండు లక్ష్మీకాంత్‌రెడ్డి,హరిదాస నాయక్,జమీర్,పవన్,జహంగీర్, అశోక్,నర్సింహులు,కొండయ్య,మంగలి వెంకటనారాయణ,సంజీవరెడ్డి,కొండన్న తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపిపి సత్తూర్ చంద్రశేఖర్ గౌడ్ గృహప్రవేశానికి హాజరైన ఎంపి,మాజీ మంత్రి,మాజీ ఎమ్మెల్యే..!!



**భూత్పూర్,ఫిబ్రవరి 19,ప్రభాతవార్త :** భూత్పూర్ మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు సత్తూర్ చంద్రశేఖర్‌గౌడ్ నూతన గృహప్రవేశం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి మహబూబ్‌నగర్ ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి,మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్,మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డితో పాటు ఎంపిపి చైర్మన్ కదిరే శేఖర్‌రెడ్డి,సింగిల్ విండో చైర్మన్ కదిరే అశోక్‌రెడ్డి,జిల్లా మత్స్యకార సంఘం మాజీ అధ్యక్షుడు మనెమోని సత్యనారాయణ నాయకులు సత్తూర్ నారాయణగౌడ్,టి మురళీధరగౌడ్,తూము శ్రీనివాస్‌రెడ్డి,మెల్లర నర్సింహులుగౌడ్,సత్తూర్ అశోక్‌గౌడ్,మేకల సత్యనారాయణ,సత్తూర్ సురేష్‌గౌడ్,బోరింగ్ నర్సింహులు,గడ్డం రాములు,గడ్డం ప్రేమ్,సత్తూర్ రాకేష్‌గౌడ్,గడ్డం యాదయ్య,మాల విఠల్‌దాస్ వెంకటేష్,మునిస్వామి,గడ్డం భీమస్వామి,దొబ్బలి శ్రీశైలం,మండి ఆటో వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## అమిస్తాపూర్ శివస్వాముల పడిపూజలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే ఆల..!!



**భూత్పూర్,ఫిబ్రవరి 19,ప్రభాతవార్త :** అమిస్తాపూర్‌లో సోమవారం శివస్వాములు పడిపూజ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చైర్మన్ కదిరే శేఖర్‌రెడ్డి,సింగిల్ విండో చైర్మన్ కదిరే అశోక్‌రెడ్డితో పాటు నాయకులు సత్తూర్ నారాయణగౌడ్,టి మురళీధర్‌గౌడ్, తూము శ్రీనివాస్‌రెడ్డి,మనెమోని సత్యనారాయణ,మేకల సత్యనారాయణ,నర్సింహులు గౌడ్,సత్తూర్‌సురేష్‌గౌడ్,సత్తూర్‌అశోక్‌గౌడ్,బోరింగ్‌నర్సింహులు,గడ్డం ప్రేమ్,గడ్డం రాములు,గడ్డం యాదయ్య,గడ్డం శ్రీను,బజారు పరుశురాం,మునిస్వామి,భీమస్వామి తదితరులు పాల్గొన్నారు.

## విదేశి విద్య ఉపకార వేతానానికి దరఖాస్తులు ..

**వనపర్తి టౌన్ ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** సిఎం ఓవర్సీసన స్కాలర్ షిప్ పతకం క్రింద విదేశీ విద్యాలయాలలో పిజి డాక్టరేట్ పిహెచ్‌డి ఉన్నత విద్యనభ్యసించాలనే మైనార్టీ విద్యార్థులు 20.02.2024 నుండి 20.03.2024 సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు ఆన్‌లైన్‌లో శాఖ అధికారి యస్.పద్మావతి సోమవారం ఒక ప్రకటనలో కోరారు. విద్యార్థుల కుటుంబ ఆదాయం రూ.5 లక్షల లోపు ఉండాలని, ఎంపికైన వారికి రూ.20 లక్షల ఉపకార వేతనంతో పాటు విమాన ప్రయాణం ఖర్చులకు రూ.60 వేలు ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. (డబ్లుడబ్లుడబ్లు. తెలంగాణ ఈపాస్.సిజిజి.జిఓవి.ఇన్) దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. పూర్తి వివరాలకు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ కార్యాలయంలో 7207854914,08545 232500 నెంబరులో సంప్రదించాలని సూచించారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేది 20.03.2024 సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసిన తర్వాత తమ హర్డు కాపీలను అటెస్టెడ్ చేసి 2 సెట్లను జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ కార్యాలయంలో సమర్పించగలరు. జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి పత్రిక ద్వారా తెలిపారు.

## రోగులకు ఓపికతో వైద్య సేవలు అందించాలి..

**ప్రముఖ వైద్య నిపుణులు కృష్ణకుమార్ రెడ్డి**



**కొత్తకోట ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** ఆసుపత్రులకు వచ్చే రోగులకు ఓపికతో వైద్య సేవ లు అందించాలని ప్రముఖ వైద్య నిపుణులు డా.కృష్ణ కుమార్ రెడ్డి అన్నారు. కొత్తకోట పట్టణంలోని జె.ఎస్. రాములు ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైద్య, ఆరోగ్యశాఖలో స్టాఫ్ న ర్సులుగా, గురుకుల పాఠశాలలో టీచరుగా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన వారికి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ వైద్యులు డా.కృష్ణకుమార్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. పట్టుద లతో మరింత కష్టపడి చదివితే ఇదే రంగంలో ఉన్నత పదవులు కూడా లభించే అవకాశాలు ఉన్నాయని, ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా శాలు వా, అంబేద్కర్ చిత్రపటం అందించి ఘన సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెఎస్ఆర్ ఫౌండేషన్ నిర్వాహకులు భక్తరాజు, అమృత రాజు, దయానంద రాజు, మహిమరాజు, సతీష్‌రాజు, సామాజిక కార్యకర్త ఎస్ఆర్ ప్రేమయ్య కొత్త కోట మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు జేఎం మిషేక్, మాజీ ఉపసర్పంచు ఎన్.జె.బోయేజ్, కౌన్సిలర్లు భరత్ భూషణ్, ఖాజా మైనుద్దీన్, టిఆర్ఎస్ నాయకులు గాడిల ప్రశాంత్, మాదిగ జేఏసి నాయకులు జె.కిరణ్ కుమార్, కర్ణకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం,మంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం..



**కొత్తకోట,ఫిబ్రవరి 19,ప్రభాతవార్త :** రాష్ట్రంలో బిసి కులగణన చేపట్టేందుకు అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మాణం చేసి ఆమోదించిన సీఎం రేవంత్ రెడ్డికి మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం కొత్తకోట పట్టణ చౌరస్తాలో సీఎం,మంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు భీమన్న నాయుడు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల పట్ల చూపిన రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటారన్నారు.ప్రభుత్వాలు బీసీల గురించి పట్టించుకోలేదని సీఎం రేవంత్ రెడ్డి బీసీల పట్ల ఉన్న గౌరవాన్ని చాటుకోవడం హర్షించదగ్గ విషయం అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాష్ట్రంలోని బీసీలు అండగా ఉంటారన్నారు.త్వరలో జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో అదేవి ధంగా నామినేటేడ్ పదవుల్లో బీసీలకు అవకాశం కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం యువజన జిల్లా అధ్యక్షులు బాలరాజు గౌడ్,యదన్న,రాములు,ఆశన్న,బాల గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# శివాజీ స్ఫూర్తితో దేశయువత ముందుకు సాగాలి..

**- బిజేపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికే అరుణ**

**- గోపన్‌పల్లిలో శివాజిమహారాజ్ విగ్రహా ఆవిష్కరణ**

**దేవరకద్ర,ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** శివాజిస్ఫూర్తితో దేశయువత ముందుకు సాగాలని బిజేపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికే అరుణ అన్నారు.దేవరకద్ర మండలం గోపన్‌పల్లిలో సోమవారం ఆర్ఆర్ఎస్ అధ్వర్యంలో శివాజిమహారాజ్ విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి డికే అరుణ ప్రసంగించారు.హింధూ ధర్మ,సామ్రాజ్య స్థాపనకు కృషిచేసిన వివేకానంద స్వామి,ఛత్రపతి శివాజి విగ్రహాలు గోపన్‌పల్లిలో ఏర్పాటు చేయడం మంచి శుభపరిణామమన్నారు.దేశపరిరక్షణకు హిందుత్వ ధర్మమునకు శివాజి మహారాజ్ చేసిన కృషి అమోఘమన్నారు. భవిష్యత్తులో గోపన్‌పల్లి గ్రామం ఇతర గ్రామాలకు రోడ్‌మాడల్‌గా మారడం ఖాయమన్నారు.2047 వరకు భరతదేశం అగ్రదేశంగా నిలిపేందుకు మోడి అవిరామంగా కృషి చేస్తున్నారన్నారు.శత్రుదేశాలు ఇటు చూడాలంటే భయపడేలా మోడీ చేశారన్నారు.వికసిత్ భరత్ అంటూ ప్రధాని మోడీ పిలుపును అందుకొని యువత ముందుకు రావాలన్నారు.500 ఏళ్ళనాటి హిందువుల కల నెరవేర్చిన ఘనత మోడీదేనన్నారు.అలాగే ఆయన కరోన సమయంలోనూ సహాయ,సహకారాలు చేయడమే కాదు,వ్యాక్సిన్ అందించిన మహనీయుడన్నారు.అన్ని వర్గాల సంక్షేమం కోసం మోడీ అలోచిస్తురన్నారు.గత పార్లమెంట్ ఎన్నికల్లో మీరు ఇచ్చిన ప్రోత్సాహం ఈ సారి కూడ ఉంటుందని ఆశిస్తున్నానన్నారు.అనంతరం శివాజి విగ్రహానికి అరుణ పూలమాల వేసి నివాళి అర్పించారు.



గోపన్‌పల్లిలో శివాజి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న అరుణ



నాయకులను స్వాగతం పలుకుతున్న గ్రామస్థులు

**ఆహుతులకు ఘనసన్మానం..** గోపన్‌పల్లి గ్రామానికి వచ్చిన ఆహుతులకు గ్రామస్థులు ఘనంగా సన్మానించారు..ఈ కార్యక్రమంలో ఆర్ఆర్ఎస్ విభాగ్ ప్రచార ప్రముఖ్ బండి కిరణ్,మహబూబ్‌నగర్ పార్లమెంట్ కన్వీనర్ డోకూర్ పవన్‌కుమార్‌రెడ్డి,దేవరక ద్ర నియోజకవర్గ ఇంచార్జి కొండ ప్రశాంత్‌రెడ్డి.నాయకులు రాందేవ్‌రెడ్డి,వేణుగోపాల్‌రెడ్డి,సురేందర్‌రెడ్డిలతో పాటు ఆర్ఆర్ఎస్ గ్రామ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ జయంతి వేడుకల్లో మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి

**వనపర్తి టౌన్,ఫిబ్రవరి 19,ప్రభాతవార్త :** ఛత్రపతి శివాజీ మహారాజ్ భారతదేశం గర్వించే విధంగా ప్రజా సంక్షేమం ధ్యేయంగా హైందవ సంస్కృతిని పెంపొందించిని మహనీయుడు అని నిరంజన్ రెడ్డి అన్నారు.సోమవారం నాడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా జగదంబ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఇట్టి కార్యక్రమములో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు నిరంజన్ రెడ్డి ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వయంగా వడ్డించి ఉత్సాహపరిచారు.అందరి సమక్షంలో వారితో పాటు భోజనం చేశారు.ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ చేసిన సాహసోపేతమైన నిర్ణయాలు సమాజానికి ఆదర్శంగా నిలిచాయి అని అన్నారు.ఈ కార్యక్రమములో అధ్యక్షులు పి.రమేష్ గౌడ్,వాకిటి,శ్రీధర్,కౌన్సిలర్స్ నాగన్న యాదవ్,పాకనాటి,కృష్ణ,చెన్న రాములు,నాయకులు ఉంగ్లమ్మ్.తిరుమల్ల్.ఐ.ఐ.సి.కృష్ణ పరంజ్యోతి,గులాం ఖాదర్ ఖాన్,ప్రేమ్ నాథ్ రెడ్డి,సూర్యవంశం,గిరి.ఎర్ర.శ్రీనివాసులు,జానం పేట,శ్రీను మరియు జగదాంబ యూత్ సభ్యులు వినోద్ గౌడ్,నందిమల్ల, సుబ్బ,గణేష్ గౌడ్,రాహుల్,పిట్టం.వంశీకృష్ణ,శివగౌడ్,చీర్ల.రాజేందర్ ,శివ సాగర్ పాల్గొన్నారు.



ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసినా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

## పల్స్ పోలీయో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలి..

**0.5 సంవత్సరాల ప్రతి పిల్లవాడు పోలీయో చుక్కలు వేసుకోవాలి: జిల్లా కలెక్టర్**

**వనపర్తి టౌన్ ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** మార్చి 3న జరిగే పల్స్ పోలీయో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. సోమవారం ఉదయం ప్రజావాణి హాల్లో పల్స్ పోలియో కార్యక్రమ నిర్వహణపై జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 0.5 సంవత్సరాల వయస్సు గల ఏ ఒక్క పిల్లవాడు పల్స్ పోలియో చుక్కలు వేసుకోకుండా ఉండరాదని సూచించారు. 3వ తేదిన ఏదేని కారణం చేత పోలియో చుక్కలు వేడుకోకుంటే 4,5 తేదిలలో రెండు రోజులు ఇంటింటికి తిరిగి మిగిలిపోయిన వారిని గుర్తించి పోలీయో చుక్కలు వేయాలని ఆదేశించారు. పోలియో చుక్కలు వేసిన పిల్లలచేతి వేలిపై మార్కింగ్ సజావుగా చేయాలని అప్పుడే మిగిలిపోయిన వారిని సులువుగా గుర్తించవచ్చును అన్నారు. వైద్య ఆరోగ్యశాఖ తో పాటు సంక్షేమశాఖ, విద్యాశాఖ, మున్సిపాలిటీ, పంచాయితీ రాజ్ శాఖలు సమన్వయంతో పనిచేసి వందశాతం వ్యక్సినేషన్ జరిగే విధంగా చూడాలని ఆదేశించారు. గ్రామాల్లో పంచాయితీ సెక్రెటరీ లు పల్స్ పోలియో కార్యక్రమంపై టామ్‌టామ్ చేయించాలని సూచించారు. జిల్లాలో 54030 మంది 0.5 సంవత్సరాల వయస్సు గల పిల్లలను గుర్తించడం జరిగిందని, వీరందరికి సరిపడా పోలీయో వ్యాక్సిన్ అందుబాటులో ఉన్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య అధికారి జయచంద్ర మోహనన తెలిపారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ , అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం.నగేశ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



వైద్యఆరోగ్య శాఖతో పాటు సంక్షేమ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసిన జిల్లా తేజస్ నందలాల్ పవార్

## అయోధ్యకు తరలిన బిజెపి నాయకులు...

**ప్రత్యేక పూజలో పాల్గొన్న బిజెపి అధ్యక్షుడు బచ్చు రాము**

**వనపర్తిటౌన్,ఫిబ్రవరి 19,ప్రభాతవార్త :** అయోధ్యలో బాలరాముడిని దర్శించుకునేందుకు వనపర్తి పట్టణ బిజెపి నాయకులు సోమవారం వనపర్తి జిల్లా కేంద్రం నుండి తరలి వెళ్లారు.అమోధ్యకు వెళ్లే వాహనాలకు వనపర్తి పట్టణ బిజెపి అధ్యక్షుడు బచ్చు రాము ప్రత్యేక పూజలు చేసి సాగనంపారు.ఈ సందర్భంగా బచ్చు రాము మాట్లాడుతూ నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి బంగారు శృతి గెలిపించాలని ఆ రాముని ఆశీస్సులు తీసుకొని రావాలని కోరినారు శ్రీరామచంద్రుని ఆశీస్సులతో వనపర్తి అసెంబ్లీ నుండి 192 మంది కార్యకర్తలు రాముని అభిమానులు బయలుదేరినారుఅయోధ్య యాత్ర నిర్విఘ్నంగా పూర్తి చేసుకొని తిరిగి రావాలని ఆకాంక్షించారు.నరేంద్ర మోడీ ప్రభుత్వంలోని గత పదేళ్లలో ఎన్నో విప్లవాత్మక మార్పులు వచ్చాయని,370 ఆర్టికల్ రద్దు,త్రిపుల్ తలాక్,అమోధ్య రామ మందిరం మోడీ వల్లనే సాధ్యమైనదని అన్నారు.జాతీయ రహదారులు,వందేభారత్ రైళ్లు,రైల్వేలు మోడీ ప్రభుత్వం లో ఎంతో అభివృద్ధి చెందాయని,స్థిరమైన ప్రభుత్వం ఉన్నందువల్లనే దేశం అభివృద్ధి సాధ్యమైందని,దీనికి కారణమైన నరేంద్ర మోడీ మూడవసారి ప్రధాని కావడానికి అయోధ్య బాల రాముడు ఆశీస్సులు అందించాలని దేవుని కోరారు.సీఎం రాము రామ్ రెడ్డి మధు రెడ్డి బక్క శీను అమోధ్యకు బయలుదేరినాడు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ బాససేట్టి శ్రీనివాసులు బిజెపి జిల్లా కార్యదర్శి సిత్తారి ప్రభాకరు పూతలపల్లి వెంకటేష్ పాల్గొన్నారు.



అయోధ్యకు వెళ్లే వాహనాలకు ప్రత్యేక పూజలు చేసిన దృశ్యం

## బడి బయటి అమ్మాయిలకు క్రీడా పోటీలు..

**నారాయణపేట ప్రతినిధి,ఫిబ్రవరి19 ప్రభాతవార్త :** భేటీ పడావో భేటీ బచావోపథకం అమలులో భాగంగా మహిళాభివృద్ధి శిశి,సంక్షేమశాఖ, జిల్లా యువజన,క్రీడాశాఖ సహకారంతో గుండుమాల్‌లో బడి బయటి అమ్మాయిలకు క్రీడాపోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి ఎంపిపి మధుకర్‌రావు హాజరై మాట్లాడుతూ బాలికలు ఈ సమా జంలో ఉన్నతంగా జీవించాలని బాల్యవివాహాలు నిరోధించాలని,అవకాశాలు కల్పించుకుని తమ లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. పోక్సో చట్టం, బాల్య వివాహాల నిర్మూలన చట్టం గురించి వివరిం చారు. జిల్లా యువజన క్రీడాశాఖ అధికారి వెంకటేష్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, జిల్లా సంక్షేమ అధికారి ప్రత్యేక ప్రోత్సాహంతో బడి మానిన అమ్మాయిలకు ఓపెన్ స్కూల్లో అడ్మిషన్ కల్పించడమే కాకుండా వినూత్న ఆలోచనతో వారికి ఆటపోటీలు నిర్వహించడం గొప్ప విషయమన్నారు. మాజీ సర్పంచ్ సురేష్‌రెడ్డి మాట్లాడుతూ బాలికలు తమలక్ష్యాలను ఏర్పరచుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ఆటపాటలు నిర్వహిం చడంపై హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపిపి మధుకర్‌రావు, జిల్లా యువజన క్రీడాశాఖ అధికారి వెంకటేష్, మాజీ సర్పంచ్ సురే ష్‌రెడ్డి, మాజీ సింగిల్‌విండో ఛైర్మన్ వెంకటేష్, ఓపెన్ స్కూల్ కో ఆర్డినేటర్ దాసు, వ్యాయామ ఉపాధ్యాయులు అనంతసేన, బాల్‌రాజు, రాకేష్, రాఘువేందర్, సాధిక్, వెంకట్‌రెడ్డి, జిల్లా మహిళా సాధికారత కేంద్రం కో ఆర్డినేటర్ నర్సిములు, జెండర్ స్పెషలిస్టు అనిత, నరసిం హ, ఆర్థిక నిపుణులు విజయ్‌కుమార్, మెంటర్స్ శ్రావణి, రేణుక విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపిపి మధుకర్‌రావు

## యువత ఛత్రపతి శివాజీ అడుగుజాడల్లో నడవాలి..

**నారాయణపేట ప్రతినిధి,ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :** అచల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద చౌరస్తాలో ఘనంగా హిందూ సామ్రాట్ ఛత్రపతి శివాజీ 394వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎబివిపి రాష్ట్ర నాయకులు వినయ్ మాట్లాడుతూ 17 శతాబ్దంలో హిందూ రాజ్యాలపై సుల్తానుల, మొఘలుల దాడులు చేస్తూ ఢిల్లీ నుంచి దక్కన్ వరకుమొత్తం ఆక్రమిస్తున్న తరుణంలో శివాజీ వారికి ఎదురొడ్డి నిలిచి యుద్ధాలు చేసి హిందూ రాజ్యాలను స్థాపించారని సుల్తానుల, మొఘలుల రాజ్యాలను కొల్లగొట్టినా సామాన్య జనాలపై దాడి చేయలేదని, ఏ స్త్రీకి హాని కలిగించలేదు, మాన భంగాలు జరగనివ్వలేదన్నారు. కార్యక్రమంలో ఎబివిపి నగర కార్యదర్శి వంశీ, పూర్వ ఎబివిపి నాయకులు కాల్లూరి నందరాజ్, సంయుక్త కార్యదర్శి వినయ్, శరణ్, శివరాజ్, నర్సింహ, శివప్రసాద్ పాల్గొన్నారు.



ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు జరుపుతున్న ఎబివిపి నాయకులు



ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

**మక్తల్‌లో..** అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో బహుజన రాజ్యాధికార ప్రతీక ఛత్రపతి శివాజీ మహాజ్ 394వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్ర మంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్ మాట్లాడుతూ మహరాజ్ ఛత్రపతి శివాజీ రాజ్యాధికారాన్ని అమానవీయమైన మనువాదం ఎన్ని విధాలుగా అవమానించిన అడ్డగించిన నిలదొక్కుకుని తన రాజ్యాంలోని ముస్లిం మైనార్టీ వర్గాలను తన గొప్ప లౌకిక సమాన దృష్టితో పాలించడం జరిగిందిని అంతేకాకుండా తన రాజ్యంలోని రైతులు పడే సాధక బాధలు తెలుసుకుని వారికి అవసరమైన అన్ని సదుపాయాలు అందించి రైతు రత్నగా పేరుపొందాడని మహాత్మా జ్యోతిభాపూలె అభివర్ణించాడని అన్నారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్, కార్యవర్గ సభ్యులు కర్రెమ్ శ్రీనివాసులు, అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు పోలప్ప, నాయకులు కర్రెమ్ లింగన్న, కాంగ్రెస్ యువ నాయకులు బండారి శ్రీధర్, కర్రెమ్ మహేష్, వాకిటి రాకేష్, భైరంపల్లి నరసింహ, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు కర్రెమ్ గణేష్, రాకేష్, జుట్ల రమేష్, కర్రెమ్ రమేష్, తేజ, రాజు, రవికుమార్, నాగేష్, అనిల్‌కుమార్, రాంచందర్, ఆంజనేయులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరిక్షప్యాడ్ల పంపిణీ..



**దేవరకద్ర,ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** దేవరకద్రలో సోమవారం విద్యార్థులకు స్థానిక సీనియర్ నాయకుడు కొండ గొవర్ధన్‌రెడ్డి పరిక్ష ప్యాడ్లను అందజేశారు. ఛత్రపతి శివాజి మహారాజ్ 394వ జయంతి సందర్భంగా ఆయన విశ్వహిందూ పరిషత్,భజరంగ్ దళ్,శివాజి సేన,శివాజి సైనికుల అధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శివాజి చిత్రపటం కల్గిన పరిక్షప్యాడ్లను గోవర్ధన్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో చంద్రయ్యశెట్టి,సుధాకర్‌రెడ్డి, రాఘవేందం రెడ్డి,కటికె శివాజి.కటికె నిరంజన్,కటికె శేఖర్,కటికె రమేశ్,మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం..

**పెబ్బేరు ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** పెబ్బేరు మండలం శాఖాపూర్ గ్రామానికి చెందిన జక్కుల బాల్‌రాం ఆదివారం రాత్రి 2 గంటలకు ఆకస్మాత్తుగా మృతి చెందాడు. స్థానిక కాంగ్రెస్ నాయకులు విషయాన్ని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం కింద ఎమ్మెల్యే పంపిన రూ.5వేలను సోమవారం కాంగ్రెస్ నాయకులు మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కావాలి గోవిందు, తెలుగు చంద్రన్న, బర్దలి రవి, ఉప్పరి లక్ష్మన్న, వాడ బలరాం, బాలస్వామి, పెండం తిరుపతి, జక్కుల రాఘవేంద్ర , గుంటి శివ తదితరులు ఉన్నారు.

## శివాజి మహారాజ్ విగ్రహా ఆవిష్కరణలో ఎమ్మెల్యే



**దేవరకద్ర,ఫిబ్రవరి19 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం గోపన్‌పల్లిలో సోమవారం జరిగిన శివాజిమహారాజ్ విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే జి. మదుసూధన్‌రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా శివాజి విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేశారు.ఈ కార్యక్రమంలోనాయకులు సురేందర్‌రెడ్డి.దేవరకద్ర,కౌకుంట్ల మండలాల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు అంజిల్‌రెడ్డి, రాఘువేందర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి,బుచ్చన్న,కుమ్మరి రాంబాబు,వరుణ్‌రెడ్డి,అనంతరాజు పాల్గొన్నారు.

## వెల్కిచర్లలో సాయి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిపి..!!



**భూత్పూర్,ఫిబ్రవరి 19,ప్రభాతవార్త :** భూత్పూర్ మండలం వెల్కిచర్ల గ్రామసులంతా ఏకమై తమ గ్రామంలో సాయి బాబా గుడిని నిర్మించుకున్నారు. రు. లక్ష ఖర్చుతో సాయి బాబా విగ్రహాన్ని భూత్పూర్ మండల పరిషత్ అధ్యక్షుడు కదిరే శేఖర్‌రెడ్డి తన సహకారంగా గ్రామస్తులకు కొని ఇచ్చారు. సోమవారం ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి విగ్రహ ప్రతిష్ట నిర్వహించారు. ఆలయంలో సాయినాథునికి ఎంపిపి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా విగ్రహ ప్రదాత ఎంపిపి కదిరే శేర్‌రెడ్డిని గ్రామస్థులు శాలువలతో సత్కరించారు.

## ఘనంగా శివాజి జయంతి వేడుకలు..

**-దేవరకద్రలో బైక్‌ర్యాలి**



**దేవరకద్ర,ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** దేవరకద్రలో సోమవారం ఛత్రపతి శివాజి మహరాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పెద్ద ఎత్తున బైక్‌ర్యాలి నిర్వహించారు.అలాగే కరసేవకులతో కలసి శివాజి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అలాగే 1992లో రామమందిర నిర్మాణ ఉద్యమంలో పాల్గొన్న కరసేవకులకు రామమందిర చిత్రపటాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో దేవరకద్ర బిజేపి నియోజకవర్గ ఇంచార్జి కొండ ప్రశాంత్‌రెడ్డి,బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జెట్టి నరసింహ్మారెడ్డి,మాజీ అధ్యక్షుడు శ్రీకాంత్‌యాదవ్, మాజీ యంపీటీసీ ఉస్కెళ్ళ వెంకట్రాములు,సుధాకర్‌రెడ్డి,చంద్రయ్యశెట్టి,నాగిరెడ్డి,హరికాంత్‌లతో పాటు ఆర ఎస్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తమొల్గర ముజాహిద్ మృతికి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసీరెడ్డి తీవ్ర సంతాపం..!!



**భూత్పూర్,ఫిబ్రవరి19,ప్రభాతవార్త :** భూత్పూర్ మండలం కొత్త మొల్గర గ్రామానికి చెందిన ముజాహిద్ అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు.విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి కొత్త మొల్గర గ్రామానికి చేరుకుని ముజాహిద్ మృతదేహం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు. మృతుని కుటుంబ సభ్యుల్ని పరామర్శించి వారిని ఓదార్చారు.

## కాంగ్రెస్ హయాంలోనే గ్రామాల అభివృద్ధి



డ్రైనేజీ నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ వనజమ్మ

**మక్తల్, ఫిబ్రవరి 19 ప్రభాత వార్త:** మండలంలోని సామన్‌పల్లి గ్రామంలో సోమవారం రూ.5 లక్షల వ్యయంతో 270 మీటర్ల డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలకు నిధులు మంజూరు చేసి దశల వారిగా అన్ని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయ కులు ఆంజనేయులుగౌడ్, పంచాయతీ కార్యదర్శి జగన్మోహన్, కాంగ్రెస్ పార్టీ నాయకులుఎం.కుర్మయ్య యాదవ్, కె.రాజుగౌడ్, శ్రీనివాస్ యాదవ్, వై.తిప్పన, నంబర్ రాములు, మెట్ల చెన్నప్ప, వెంకటేష్, ఆంజనేయులు, కురుమయ్య, గేర్ల నారాయణ, కొండప్ప, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవాలి

■వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కే మూర్తి



**వనపర్తి టౌన్, ఫిబ్రవరి19, ప్రభాతవార్త:** శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ చిత్తశుద్ధితో పనిచేస్తుందని బాదితులకు అండగా ఉంటూ ఫిర్యాదులపై వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పి రక్షిత కె మూర్తి,అన్నారు. వనపర్తి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్.పి రక్షిత కెమూర్తి,ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేయడం జరిగినది.సోమవారం జిల్లా నలుమూలల నుండి మొత్తం 10 ఫిర్యాది దారులు రావడం జరిగినది పరస్పర గొడవలు 01 భార్యాభర్తల ఫిర్యాదులు 02.భూ తగాదా ఫిర్యాదులు 07.

## తాగునీటి సమస్య పరిష్కారానికై అధికారుల పర్యటన



కల్వరాల్లలో పర్యటిస్తున్న ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు

**వీపనగండ్ల, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** వీపనగండ్ల మండలం కల్వ రాళ్ల గ్రామంలో త్రాగునీటి సమస్యను పరిష్కరించడం కోసం ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ఆదివారం నాడు పర్యటించారు.మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశానుసారం గ్రామంలో రాబో వేసవి కాలంలో త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా ఆ గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కరించడం కొసం ఆర్డబ్ల్యూఎస్ అధికారుడి దేవన్న ఏఈ కురుమయ్య మరియు పంచాయతీ అధికారులు కలిసి సమస్య ఎక్కడెక్కడ ఉన్నాయి అనే అంశాన్ని పరిశీలించారు.రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు గట్టి చర్యలు తీసుకోవాలని ఆదేశించడంతో ఆ సమస్యల పై గ్రామాలలో త్రాగునీటి ఎద్దడి దీర్ఘ కాలికంగా ఉన్న వాటిని పరిచయం కోసం కృషి చేయాలని అధికారులను మంత్రి ఆదేశించడంతోవారు గ్రామాలలో పర్యటించినట్లు కలవరల గ్రామానికి చెందిన నరసింహ వెంకట్ రాజయ్య అఖిల్ పాషా తదితర కార్యకర్తలు తెలిపారు.మిషన్ భగీరథ ద్వారా పైపులైన్లు సరిగ్గా వేయకపోవడం వల్ల అవి పగిలిపోయి గ్రామాలలో త్రాగునీరు సరిగా సరఫరా కావడం లేదని దానితో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఈ సందర్భంగా తెలిపారు.మీరు వెంటగ్రామంలోనియువకులు తాగునీటి సమస్యలు వారితో స్త్రీ తీసుకొచ్చారు.

## ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా రవాణా అధికారి



**వనపర్తి టౌన్, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా నూతనంగా వచ్చిన రవాణా అధికారి (డీటీఓ) బి.మానస సోమవారము నాడు జిల్లా పోలీసు కార్యాలయం నందు వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి మర్యాద పూర్వకంగా కలుసుకొని పుష్పాగుచ్చలను అందజేశారు.ఈ సందర్భంగా ఇరువురు అధికారులు పలు అంశాల పై చర్చించుకున్నారు.

## విద్యార్థులకు చదువుతో పాటు విజ్ఞానం అవసరం



విద్యార్థులకు పత్రాలను అందజేస్తున్న ఎంపీపీ

**కొత్తకోట, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** విద్యార్థులకు చదువుతో పాటు విజ్ఞానం కూడా చాలా అవసరమని ఎంపీపీ గుంత మౌనిక అన్నారు.సోమవారం శ్రీ కొండ లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం ఉద్యాన కళాశాల మోజర్ల ఆధ్వర్యంలో జాతీయ సేవా పథక ప్రత్యేక శిబిరం యూనిట్ 1 ఎన్ ఎన్ ఎస్ క్యాంపు ముగింపు కార్యక్రమం కనిమెట్ట గ్రామంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యాతిథిలుగా ప్రోగ్రాం ఆర్గనైజనర్ ప్రొఫెసర్ బేబీ రాణి హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమాల ద్వారా సమాజం అంటే ఏంటి అని విషయాలతో పాటు సమాజ సేవ పట్ల ఆసక్తి పెరుగుతుందని అన్నారు.అనంతరం విద్యార్థులకు ప్రశంస పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో గాదం పరమేష్, వాకిటి పరిసరాములు,దూత మన్నెంకొండ,శివ యాదవ్,శ్రీనివాస్‌రెడ్డి, ఉద్యాన కళాశాల విద్యార్థులు,లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీల నిర్వహణపై శ్రద్ధ వహించాలి



కంసాన్‌పల్లిలో నర్సరీని పరిశీలిస్తున్న ఎంపిడిఓ

**ఉప్పునుంతల, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాలలో నర్సరీల నిర్వహణపై శ్రద్ధ వహించాలని మండల అభవృద్ధి అధికారి లక్ష్మణ్ రావు అన్నారు. సోమవారం మండలంలోని కంసాన్‌పల్లి గ్రామంలో నర్సరీని ఆయన సందర్శించారు. మొక్కలకు ఎప్పటికప్పుడు నీరుపోసి పెంచాలని కార్యదర్శి రాజేష్‌కు సూచించారు. అదే విధంగా చీమర్ల లలిత అనే రైతు పొలంలో ఉద్యానవన శాఖ సమన్వయంతో నిర్వహిస్తున్న పండ్ల తోటను ఆయన పరిశీలించారు. అనంతర ఉపాధి పనులను పర్యవేక్షించారు. మొక్కల పెంపకం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన సూచించారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున కూలీలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి రాజేష్, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మాన్ని ఆచరించండి.. రక్షించండి

-శ్రీకంచి కామకోటి పీఠాధిపతి జగద్గురువులు శ్రీశంకర విజయేంద్ర సరస్వతి శంకరాచార్యులు



హితోపదేశం చేస్తున్న పీఠాధిపతి జగద్గురువులు శ్రీశంకర విజయేంద్ర సరస్వతి శంకరాచార్యులు

**కల్వకుర్తి ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** ఆచరించడం ద్వారా ధర్మాన్ని కాపాడినవారవుతారని శ్రీకంటి కామకోటి పీఠాధిపతి జగద్గురువులు శ్రీశంకర విజయేంద్ర సరస్వతి శంకరాచార్యులు సెలవిచ్చారు. విజయ యాత్రలో భాగంగా గత రెండు రోజులుగా మార్చాల కాటన్‌మిల్ ఆవరణలో విడిడి చేసిన జగద్గురువులు సోమవారం చంద్రమౌళీశ్వరుల పూజ అనంతరం భక్తులకు అనుగ్రహభాషణం చేశారు. ధర్మం సనాతనమైనదని, ఆచరణీయమైన మార్గమన్నారు. విద్యతో సంస్కారం, క్రమ శిక్షణ వస్తుందని, దేశ సమాజ హితాన్ని ఆశించే ప్రయోజకులు తయారవుతారన్నారు. ధర్మబద్ధమైన జీవనం వలన మానవుడిలో ఎటువంటి దురాలోచనలు రావన్నారు. గుడికి వెళ్లండి, తిరుపతి, అయోధ్య కాశీ మందిరాలకు లక్షల్లో భక్తులు వెళ్తుంటారన్నా స్వామిజీ మీ ఇంటి ప్రక్కన ఉండే దేవాలయాలకు వెళ్లే అలవాటు చేసుకోవాలన్నారు. దేవాలయాన్ని, మీ వీధిని, మీ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోండి అత్యుత్తమమైన ఆలోచనలు కలుగుతాయన్నారు. భావితరాలను సరైన మార్గంలో నడపడం కోసం పిల్లలకు ఇప్పటి నుంచే దైవిక చింతన అలవర్చుకోవాలని సూచించారు. మూడు రోజుల పాటు సాగిన చంద్ర మౌళీశ్వరుల పూజను ప్రత్యక్షంగా చూసేందుకు స్వామి వారి అనుగ్రహం పొందడానికి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాటన్ మిల్లు యాజమాన్యం ధార్మిక క్రతువుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశారు. కల్వకుర్తి వేద బ్రాహ్మణ పరిషత్ అధ్యక్షులు గంగాపురం శివ రామశర్మ, అల్వాల లక్ష్మణమూర్తి, వేపూరి రామారావు, వేణుగోపాల్ రావు, కాటన్ మిల్ యాజమాన్యం,పీఓరమణారెడ్డి ఉన్నారు.

## త్రికూట శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయ చరిత్ర పుస్తకావిష్కరణ



పుస్తకావిష్కరణ చేస్తున్న దృశ్యం

**కల్వకుర్తిరూరల్, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో అతి పురాతనమైన త్రికూట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ చరిత్ర పుస్తకావిష్కరణ నిర్వహించారు. గ్రామానికి చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయులు తలసాని రామకృష్ణారెడ్డి రచించిన పుస్తకాన్ని ఆలయ కమిటీ సభ్యులు లక్ష్మారెడ్డి, విశ్రాంత ఎంఈఓ కృష్ణారెడ్డి,భీమలింగంగౌడ్, సురసాని యాదగిరిరెడ్డిలు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ పూర్వపర విషయాలను కులంకషంగా వివరిస్తూ గ్రామ విశిష్టతను పరిశోధనాత్మకంగా రాసి ఈ ప్రాంతపు గొప్ప చారిత్రక ప్రాధాన్యతను బహి ర్గతం చేసిన విశ్రాంత ప్రధానోపాధ్యాయులు తలసాని రామ కృష్ణారెడ్డికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా విశ్రాంత ప్రధానోపాధ్యాయులు తల సాని రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం క్రీస్తు శకం 10వ శతాబ్దంలో తెలంగాణ చోళుల సామ్రాజ్యంలో మార్చాల గ్రామం ఒకటి, నాటి పాలకులు గ్రామంలో ఒక దేవాలయాన్ని నిర్మించినట్లు మొదటగా నరసింహస్వామి దేవాలయంగా ప్రారంభమై దానికి అనుబంధంగా శివాలయం నిర్మించబడి తర్వాతి కాలంలో శ్రీ వెంకటేశ్వర ఆలయంగా నిర్మించబడి ఆ కాలపు పాలకుల ఆసక్తితో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంగా రూపాంతరం చెందిందని, 1920నాటికి దేవాల బాలాజీ గుడిగా రూపాంతరం చెందిందన్నారు. 1920 నాటికి రెవెన్యూ రికార్డుల ప్రకారం దేవాల బాలాజీ గుడి అని పూర్వీకులు చెప్పిన విధంగా పుస్తకాన్ని రచించినట్లు పేర్కొన్నారు. పుస్తకావిష్కరణలో నామని ముత్యాలు, అప్పారావు, జలాలు, రంగయ్య, ఏనుగొండరాంరెడ్డి, భారతిసుధాకర్‌రెడ్డి, అల్లంమల్లయ్య, గిరిధర్‌రెడ్డి, శ్రీశైలం, శేషిరెడ్డి, నిరంజన్, గ్రామస్తులు ఉన్నారు.

## బదిలీపై వెళ్లిన ఎంపీడీవో కతాలప్పకు సన్మానం



బదిలీపై వెళ్లిన ఎంపీడీవో ఖాతాలప్పను సన్మానించిన ప్రజాప్రతినిధులు

**వీపనగండ్ల ఫిబ్రవరి19 ప్రభాతవార్త:** గత మూడున్నర సంవత్సరాల నుండి వీపనగండ్ల ఎంపీడీవో గా పనిచేసి ఇటీవల బదిలీపై నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లికి వెళ్లిన కథలప్పకు వీపనగండ్ల మండల ప్రజా ప్రతినిధులు అధికారులు ఈజీఎస్ అధికారులు వెలుగు ఇతర సిబ్బంది ఆయనను సోమవారం నాడు ఘనంగా సన్మానించి మండలానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఇంతకన్నా ముందు ఇంచార్జి ఎంపీడీవో శ్రీనివాసరావుకు శాలువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ఎంపీపీ కమలేశ్వరరావు అధ్యక్షత వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా ప్రస్తుత ఇంచార్జి ఎంపీడీవో శ్రీనివాసరావు తహసీల్దార్ వరలక్ష్మి హజరయ్యారు. దీనికి మాజీ తాజా సర్పంచులు హజరై ఆయనకు సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఇక్కడ ఎంతో సమయస్పూర్తితో తమ బాధ్యతలను నిర్వర్తించిన ఎంపీడీవో కథలప్పకు సన్మానం చేయడం తమకు అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా బదిలీ అయిన ఎంపీడీవో కథలప్ప మాట్లాడుతూ తమకు ఈ సన్మానం బాధ్యతను పెంచిందని వీపనగండ్ల మండలంలో మూడున్నర సంవత్సరాలుగా పనిచేయడం జరిగిందని ఇక్కడి ప్రజలు అధికారులు ప్రజాప్రతినిధులు తమకు ఆత్మీయులుగా మిగిలిపోవడం జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. అందరి సహకారంతో మండలంలో అనేక ప్రభుత్వ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని వాటిని విజయవంతం చేయడం జరిగిందని ఆయన అన్నారు. పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ 14 మండలాల అధికారుల సమావేశంలో వీపనగండ్ల మండలాన్ని ప్రశంసించడం జరిగిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. దీనికి ప్రధాన కారణం ఇక్కడి ప్రజాప్రతినిధుల సహకారం పంచాయితీ కార్యదర్శుల ఉపాధి పథకం అధికారుల సహకారం మరువలేనిదని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. బదిలీ అనేది ప్రతి అధికారికి ఉంటుందని కానీ అక్కడి ప్రజలను ప్రభుత్వ పథకాల వైపు మోటివేషన్ చేసి వాటి అమలుకు కృషి చేయడమే గొప్ప పని ఆయన అన్నారు. దానికి నేను కృతకృత్యుడ్ని అయ్యానని అనుకుంటున్నాని అన్నారు. ఎంపీపీ కమలేశ్వరరావు మాట్లాడుతూ ఈ మండలానికి అధికారులు వచ్చేటప్పుడు ఇక్కడ నుంచి పోవడానికి ఇష్టపడరు అని ఆయన అన్నారు. ఎందుకు అంటే ఇక్కడి ప్రజాప్రతితులుగానే ప్రజలు కానీ వారిని ఇబ్బంది పెట్టే సమస్యలను వారి దృష్టికి తీసుకురారని పరిష్కారానికి నోచుకునే సమస్యలని వారి ముందు ఉంచడం జరుగుతుందని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మాజీ తాజా సర్పంచులు, వీపనగండ్ల వి.నరసింహారెడ్డి, సంగినేనిపల్లి ఆర్.మౌలాలి, వల్లభాపురం తండా అంజయ్య నాయక్, ఎంపీటీసీలు ఇంద్రకంటి వెంకటేష్, గుండ్ల భాస్కర్ రెడ్డి, అధికారులు అంగన్‌వాడి సూపర్‌వైజర్ నారాయణమ్మ, ఏపిఎం ఈజీఎస్ శేఖర్ గౌడ్, వెలుగు అధికారి బిచ్చన్న పంచాయితీ కార్యదర్శులు ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యువత ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్ ఇబ్రహీం

**కల్వకుర్తి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణానికి చెందిన స్వామి వివేకానంద సేవా బృందం, నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో ఓటర్ నమోదు-ఓటు విలువపై అవగాహన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తహసీల్దార్ ఇబ్రహీం హాజరై మాట్లాడారు. 18 సంవత్సరాలు దాటిన యువతీ, యువకులు ఓటును నమోదు చేసుకోవాలని, అలాగే యువత వేసే ఓటుతో దేశాన్ని మార్గదర్శకంగా చేస్తుందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ శర్వాని మాట్లాడుతూ ఓటు యొక్క విలువలు, అలాగే డబ్బుతో ఓటును అమ్ముకోకుండా నిజాయితీ గల పౌరుడిగా ఓటును సద్వినియోగం చేసుకొని నిజాయితీ గల సేవా గుణం గల నాయకుడిని ఎన్నుకోవాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు మల్లేష్, సైదులు, శ్రీను విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## బిసి కులగణన స్వాగతిస్తున్నాం..

●బిసి సేన రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణయాదవ్



మాట్లాడుతున్న కృష్ణ యాదవ్

**జడ్చర్ల, ఫిబ్రవరి19 ప్రభాతవార్త:** బిసి కులగణన చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామని బిసిసేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణయాదవ్ పేర్కొన్నారు. జడ్చర్ల మండల విద్యా వనరుల కేంద్రం ఆవరణలో బిసి సేన నాయకుల సమావేశంలో బిసి సేన నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిసి దళపతి రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య 47 సంవత్సరాల సుదీర్ఘ పోరాట ఫలితంగానే తెలుగు రాష్ట్రాలలో కులగణన ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు వచ్చాయని అన్నారు. కుల గణనకు చట్టబద్ధత కల్పించి కాలయాపన చేయకుండా కాలపరిమితి విధించి సకాలంలో బిసి ఉప కులాల గణన సంపూర్ణంగా నిర్వహించి కులాల వారిగా జనాభా లెక్కలు ప్రకటించాలని రాష్ట్ర ప్రభుతాన్ని డిమాండ్ చేశారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని కోరారు. గత ప్రభుత్వ హయాంలో బిసి కార్పోరేషన్, బిసి ఫెడరేషన్‌లకు రాయితీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు అందరికి వందశాతం సబ్సిడితో ఆర్థిక సహాయం అందించి ఉపాధి చూపాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో బిసిసేన మండల అధ్యక్షులు బొల్లె మోని నిరంజన్, ప్రధాన కార్యదర్శి గొడుగు నర్సిములు, నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి లింగంపేట శేఖర్, కార్మిక విభాగం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సురభి విజయ్‌కుమార్, జిల్లా నాయకులు కుర్వగడ్డపల్లి గోపాల్, మండల కార్యదర్శి సురభి రఘు, గోపాల్, రాజు, రాంచంద్రయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పది అంతర్గత మార్కుల మూల్యాంకనం

**ఉప్పునుంతల, ఫిబ్రవరి19 ప్రభాతవార్త:** జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పదవ తరగతి అంతర్గత మార్కుల మూల్యాంకనం చేపట్టినట్లు మండల నోడల్ అధికారి చంద్రశేఖర్, ప్రధానోపాధ్యాయులు జె.శ్రీనివాస్‌రెడ్డి,రవిశేఖర్, నరసింహులు తెలిపారు. సోమవారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉప్పునుంతల, కంసానిపల్లి, వెల్టూరు, పెనిమిళ్ళ, కస్తూర్బా విద్యాలయంలోచదువుతున్న పదవ తరగతి విద్యార్థుల అంతర్గత మార్కులను పరిశీలించినట్లు వారు వెల్లడించారు.నిరంతర సమగ్ర మూల్యాంకనంలో భాగంగా విద్యార్థుల హాజరు, రచనాత్మక పరీక్షలు, స్వీయరచన, క్షేత్ర ప్రయోగాలు, పుస్తక సమీక్ష తదితర అంశాలపై విద్యార్థులు రూపొందించిన రికార్డులను పరిశీలించినట్లు వారు పేర్కొన్నారు. మార్చ్ 18నుండి పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభమవుతుండడంతో ఈలోగా విద్యార్థుల అంతర్గత మార్కులు మూల్యాంకనం చేసి ఆన్‌లైన్‌లో నమోదు చేయనున్నట్లు వారు చెప్పారు. ఈ మూల్యాంకన కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో పాటు సింగోటం, రామోజీ, నాగేశ్వరరావు, అశోక్, విక్రమ్, సిఆర్‌పి, శ్రీను పాల్గొన్నారు.



క్షేత్రస్థాయిలో మూల్యాంకనం చేస్తున్న ఉపాధ్యాయుల బృందం

## ఇసుక అక్రమ రవాణాను నిలిపివేయాలని తహసీల్దార్‌కు ఫిర్యాదు



**ఉప్పునుంతల, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** మండలంలో ఇసుక దుందుభి వాగు నుంచి ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కొత్తరవిందర్‌రావు ప్రజా వాణిలో తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ఇసుక రవాణాపై చర్యలు తీసుకోవాలని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు. అనుమతి పొందిన ట్రాక్టర్ ప్రతిరోజు కేవలం రెండు ట్రిప్పులు మాత్రమే రవాణా చేయాలని నిబంధనలో సూచిస్తున్నా అందుకు భిన్నంగా ప్రతిరోజు 10 ట్రిప్పుల వరకుఇసుక అక్రమ రవాణా జరుగుతుందన్నారు. ఇటీవల రెవెన్యూ అధికారులు దుందుభి వాగు పరిసర ప్రాంతంలో సీజ్ చేసిన ఇసుక డంపులను అక్రమంగా తరలించారని వాటిపై తగిన చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా దుందుభిలో యంత్రాల సహాయంతో ఇసుకను తవ్వుతున్నారని దీంతో స్థానిక కూలీలు ఉపాధి కోల్పోతున్నారని, వీటన్నింటిపై సమగ్ర విచారణ జరిపి దుందుభి వాగునుంచి అక్రమఇసుక రవాణానుఅడ్డుకోవాలని ఆయన ఫిర్యాదులో పేర్కొన్నారు.

## గద్వాల్ మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన శంకర్‌సింగ్



**గద్వాల ప్రతినిధి ఫిబ్రవరి19 ప్రభాతవార్త:** గద్వాల మున్సిపల్ కమిషనర్‌గా శంకర్ సింగ్ సోమవారం సాయంత్రం బాధ్యతలు చేపట్టారు. రంగారెడ్డి జిల్లా మెప్మా పిడిగా పని చేస్తున్నా శంకర్‌సింగ్‌ను ప్రభుత్వం కమిషనర్‌గా నియమించింది. నూతన కమిషనర్‌ను గద్వాల మున్సిపల్ సిబ్బంది, ఎల్లారెడ్డి, రాములు తదితరులు సన్మానం చేశారు.

## ఎస్సైకి ఘన సన్మానం



**ఉప్పునుంతల, ఫిబ్రవరి19 ప్రభాతవార్త:** మండల ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన లెనిన్‌కు మండల భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు కొత్త రవింద్రరావు సోమవారం శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఇటీవల జరిగిన బదిలీలలో ఊరుకొండపేట నుంచి ఉప్పునుంతలకు వచ్చిన ఎస్సైని కలిసి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## వరి పంటలో వచ్చే తెగుళ్ళకు నివారణ చర్యలు చేపట్టాలి

**ఖిల్లాఘనపురం, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** వరి పంటలో చీడపీడల నివారణ కోసం తగు చర్యలు తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి మల్లయ్య అన్నారు.సోమవారం మండలంలోని పలు గ్రామాలలో ఆయనతో పాటు ఏఈఓ లు క్షేత్రస్థాయిలో పర్యటించి పంటలను పరిశీలించారు.ప్రస్తుతం మండలంలో 6945 ఎకరాలలో రైతులు వరి పంటను సాగు చేశారని పంట వేసుకుని 45 రోజులు అవుతుందన్నారు.కాండం తోలుచుపురుగు ఎండు తెగులు జింకు లోపాన్ని గుర్తించామని రైతులు వెంటనే నివారణ చర్యలు చేపట్టాలన్నారు.కాండం తోలుచు పురుగు కోసం కార్బస్ హైడ్రోక్లోరైడ్ 4 గ్రాములు గుళికలు వాడాలన్నారు.జింక్ లోపం నివారణ కోసం ఎకరానికి 250 గ్రాముల జింక్ సల్ఫేట్ వేసుకోవాలన్నారు.ఎండు తెగులు నివారణకు హెక్సోకోన జోల్ 400 ఎంఎల్ ప్లాంట మైజేసిన 100గ్రాములు కలిపి పిచికారి వేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ లు బాలరాజు మాధవి మహేష్ పాండు వంశీ రమేష్ శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

## ప్రతి మొక్కను బ్రతికిద్దాం..!

**వెల్దండ, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** వేసవి కాలం సమీపిస్తున్నందున నర్సరీల్లో పెంచుతున్న మొక్కలతో పాటు గ్రామాల్లో నాటిన మొక్కలకు సరైన నీరు అందించి మొక్కలను బ్రతికించాలని ఎంపీడీఓ సత్యపాల్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని చౌదర్‌పల్లి గ్రామంలో పెంచుతున్న వన నర్సరీని సోమవారం ఎంపీడీఓ సత్యపాల్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీల్లో మొక్కలకు సస్యరక్షణ చర్యలు తీసుకోవడంతో పాటు నిత్యం నీరందించాలని పంచాయతీ కార్యదర్శులు సూచించారు. కార్యక్రమంలో ఎపీఓ ఈశ్వర్‌జీ తదితరులు ఉన్నారు.

## మినీ ఎస్‌బీఐ ప్రారంభం

**వెల్దండ, ఫిబ్రవరి 19 ప్రభాత వార్త:** మండల పరిధిలోని చెదురుపల్లి గ్రామంలో ఎస్‌బీఐ మినీ బ్యాంక్‌ను సోమవారం ఎస్‌బీఐ బ్యాంక్ మేనేజర్ బాణవత్ రాములు, అఖ్యాతి మేనేజర్ హరీష్‌లు ప్రారంభిం చారు. ఈ సందర్భంగా మేనేజర్ రాములు మాట్లాడుతూ ఎస్‌బీఐ మినీ బ్యాంక్‌ను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజల అవసరాల దృష్ట్యా మినీ ఎస్‌బీఐ బ్యాంక్‌ను ప్రారంభించామన్నారు. కార్యక్రమంలో మహిపాల్‌నాయక్,నాయకులుఅంజయ్య,సజ్యానాయక్, బాలునాయక్, సల్యానాయక్, శ్రీనునాయక్, విమల్, అశోక్ ఉన్నారు.

## అయోధ్యకు తరలిన రామభక్తులు

**వెల్దండ, ఫిబ్రవరి19 ప్రభాత వార్త:** మండల కేంద్రానికి చెందిన రామ భక్తులు బుధవార్‌పేట ఆంజనేయస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి హైదరాబాద్‌కు ప్రత్యేక వాహనం ద్వారా బయలు దేరారు. అక్కడి నుంచి ప్రత్యేక రైలులో అయోధ్యకు చేరుకోనున్నారు. ఇటీవల ప్రధాని మోడీ చేతుల మీదుగా ప్రారంభమైన అయోధ్య రామ మందరికి మండలం నుంచి భక్తులు తరలివెళ్లారు. తరలి వెళ్లిన వారిలో భక్తులు చిందం కృష్ణయ్య, తాటికొండ కృష్ణారెడ్డి, రామస్వామి, వేణుగోపాలాచారి, కుమారప్ప, యాదగిరి, దేవేందర్, శ్రీనివాస్‌గౌడ్, కంఠం రవి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## ప్రతి యువత ఓటరు జాబితాలో తమ పేరు నమోదు చేసుకోవాలి

**వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త :** ఏప్రిల్ 1,2024 నాటికి 18 సంవత్సరాల వయస్సు పూర్తి కానున్న ప్రతి యువత ఓటరు జాబితాలో తమ పేరు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ సూచించారు.సోమవారం మధ్యాహ్నం రాష్ట్ర ఎన్నికల ప్రధాన ఎలక్టోరల్ అధికారి వికాస్ రాజ్ హైదరాబాద్ నుండి జిల్లా కలెక్టర్లు,అదనపు కలెక్టర్లు తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు.పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని కలెక్టర్లను సూచించారు.పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు రూపొందించిన తుది జాబితా విడుదల తర్వాత ఆయా జిల్లాలలో భారీగా కొత్త ఓటర్ల నమోదు,తొలగింపు కొరకు దరఖాస్తులు రావటం పై వికాస్ రాజ్ ఆరా తీశారు.పార్లమెంట్ ఎన్నికలకు తప్పులు లేని ఓటర్ల జాబితా సిద్ధం చేసుకోవాలని,ఎన్నికల సిబ్బంది వివరాలు తీసుకొని ఎపిక్ నెంబరుతోసహా ఆన్లైన్‌లో వివరాలు నమోదు చేయాలని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ మాట్లాడుతూ తుది ఓటరు జాబితా ప్రచురించి అన్ని పోలింగ్ స్టేషన్లు,రాజకీయ పార్టీలకు పంపించడం జరిగిందన్నారు. ఓటర్లు జాబితాను పరిశీలించుకొని తమ పేరు ఉందా లేదా ఏదైనా తప్పులు ఉన్నాయా పరిశీలించుకోవాలని అన్నారు.కొత్తగా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకున్న వారికి ఎపిక్ కార్డుల,ముద్రణకు పంపడం జరిగిందని.పోస్ట్ ద్వారా వారి ఇంటికి చేరుతాయని తెలిపారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్,అదనపు కలెక్టర్ రెవెన్యూయం, నగేష్ ఆర్టీవో పద్మావతి,తహసిల్దార్లు పాల్గొన్నారు.

## జోగులాంబ అమ్మవారిని దర్శించుకున్న మంత్రివర్యులు, జిల్లా ఎమ్మెల్యేలు



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** అలంపూర్ శ్రీ జోగులాంబ అమ్మవారిని, బాల బ్రహ్మేశ్వర స్వామిని అబ్కారీ శాఖ టూరిజం శాఖ మాత్యులు జూపల్లి కృష్ణారావు, ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్, ఢిల్లీ అధికార ప్రతినిధి మల్లురవి, ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డిలు దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకున్న మంత్రితో పాటు ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీని ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికిపూజా కార్యక్రమాలు నిర్వహించి స్వామి వారి తీర్థప్రసాదాలను అందించారు.

## ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి : కలెక్టర్

**మహబూబ్‌నగర్‌బ్యూరో, ఫిబ్రవరి19 ప్రభాతవార్త:** ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్దనుండి ఫిర్యాదులను స్వీకరించారు. వివిధ మండలాల నుండి ఎక్కువగా భూములకు సంబంధించి, వ్యక్తిగత సమస్యల పరిష్కారం కోసం పెన్షన్, ఉపాధి, ఉద్యోగం వివిధ సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్‌తో నేరుగా విన్నవించుకున్నారు. జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ ఎప్పటి ఫిర్యాదులు అప్పుడే పరిష్కరించాలని జాప్యం చేయవద్దని, దానివల్ల ఫిర్యాదుదారులకు ఇబ్బంది కలుగుతుందని, ఇదే విషయాన్ని కిందిస్థాయి అధికారులకు తెలియజేయాలని చెప్పారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్‌రావు, పి. నర్సింహులు, సిఈఓ రాఘవేంద్రరావు, డిఆర్‌డిఓ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నాగర్‌కర్నూల్ లయన్స్‌క్లబ్‌కు పలు అవార్డులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి19 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ లయన్స్ క్లబ్‌కు అనేక అవార్డులు లభించాయి. ఆదివారం రాత్రి మహబూబ్‌నగర్ అనంత మారుతి గార్డెన్స్ వేదికగా రీజియన్ చైర్మన్ శ్రీనివాసులు అధ్యక్షతన మాజీ గవర్నర్ రాధకృష్ణ గౌరవ అతిథిగా హాజరయ్యారు. లయన్స్ ప్రాంతీయ సమావేశంలో క్లబ్ నిర్వహించిన అన్నదానం, రక్తదానం, పాఠశాలల్లో నీటి కొరత కొరకు వాటర్ ట్యాంక్‌ల బహుకరణ, మెడికల్‌క్యాంప్‌లు, అవగాహన కార్యక్రమాల నిర్వహణలో మొత్తం 6అవార్డులు అందుకున్నారు. వ్యక్తిగత అవార్డుల విభాగంలో బెస్ట్ ప్రెసిడెంట్‌గా రామకృష్ణారెడ్డి, బెస్ట్ సెక్రటరీగా అమరేందర్‌రెడ్డి, బెస్ట్ క్లబ్ మరియు కాబినెట్ మెంబర్ల విభాగంలో హకీం విశ్వప్రసాద్, రాజవర్ధన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, తెప్ప శ్రీనులు అవార్డులు అందుకున్నారు. సమావేశంలో మాజీ మార్కెట్ చైర్మన్ ఈశ్వర్‌రెడ్డి, రాచూరివెంకటరాజు, పోలశ్రీనివాసులు, లక్ష్మి నరసింహగౌడ్, ప్రేమ్ కుమార్‌రెడ్డి, వాసవి రాఘవేందర్, శ్రీనివాస్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## ఉప్పల ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

**కల్వకుర్తి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గ్రామాల్లో విరివిగా సేవ కార్యక్రమాలు నిర్వహిస్తామని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తలకొండపల్లి జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ అన్నారు. సోమవారం కల్వకుర్తి మండలం తుర్కలపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎల్లయ్య, రామకృష్ణ, నాగరాజు, శ్రీనివాసులుతో పాటు బీఆర్ఎస్వీ నాయకులు గణేష్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు. తుర్కలపల్లి గ్రామానికి ఉప్పల ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని, అదే విధంగా తుర్కలపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాసులు కుమార్తె ఆపరేషన్‌కు సహకరించాలని కోరారు.

## ఎమ్మెల్యేను కలిసిన నూతన సీఐ, ఎస్ఐలు

**కల్వకుర్తి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** కల్వకుర్తిలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఐ నాగార్జున, ఎస్ఐగా మాధవరెడ్డిలు సోమవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ పట్టణ గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం కృషి చేయాలని సూచించారు. ప్రజలతో మమేకమై మెరుగైన సేవలు అందించాలని, గ్రామాల్లో సీసీ రోడ్డుల కోసం ఇసుక కోసం ఇబ్బందులు కలిగించవద్దని, ఉదయం సమయంలో ప్రభుత్వ పనుల కోసం అనుమతించాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, మాజీ సర్పంచ్‌బృంగి ఆనంద్‌కుమార్, విజయ్ కుమార్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, చంద్రకాంత్‌రెడి , రాములు, వెంకటయ్యయాదవ్ ఉన్నారు.

## చికెన్ వేస్ట్ తరలించే వాహనంపై కేసు

**ఇటిక్యాల, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** మండల పరిధిలోని 44వ నంబర్ జాతీయ రహదారి యాక్తాపురం స్టేజీ దగ్గర అనుమతులు లేకుండా చేపల చెరువులకు తరలించే చికెన్ వేస్టేజ్ వాహనంపై కేసు నమోదు చేసినట్లు ఇటిక్యాల ఎస్సై వెంకటేష్ యాదవ్ తెలిపారు. ఆయన వివరాల మేరకు ఆదివారం అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో ఇటిక్యాల పోలీసులు గస్తి నిర్వహిస్తుండగా జాతీయ రహదారి యాక్తాపురం స్టేజీవద్ద అశోక్ లేలాండ్ వాహనం ఎదురు రాగా ఆవాహనాన్ని తనిఖీ చేయగా వాహనంలో చేపల చెరువులో చేపలకు వేసే చికెన్ వేస్టేజ్ ఉండగా దానిని తీసుకొచ్చేందుకు అనుమతులు లేకపోవడంతో వాహనంపై కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఎస్సై వెంకటేష్ యాదవ్ తెలిపారు.

## ముగిసిన జాతీయ సేవ పథక ప్రత్యేక శిబిరం

**పెద్దమందడి, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం ఉద్యాన కళాశాల విద్యార్థులు జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం (యూనిట్ 2) ఆరవ రోజు కార్యక్రమంలో భాగంగా వెల్టూరు గ్రామంలోని హై స్కూల్ లో మాదక ద్రవ్యాల వల్ల ఆరోగ్యానికి కలిగే నష్టాలు, సామాజిక, ఆర్థిక అనర్థాలు గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. విద్య, ఎన్ఎస్ఎస్ వాలంటీర్ చంద్రశేఖర్ మాదక ద్రవ్యాలను వాడటం వల్ల కలిగే దుష్పరిణామాలను విద్యార్థులకు తెలిపారు. అనంతరం బొప్పాయి పండుతో టూటీ ఫ్రూటీ, టమాటాలతో టమాట సాస్ చేయు విధి విధానాలను గ్రామస్తులకు వివరించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. విద్య మన ఇంటి పెరటి తోట ఆవరణలో లభించే బొప్పాయి, టమాటలతో విలువ ఆధారిత ఉత్పత్తులను మన స్వతహాగా తయారు చేసుకోవచ్చు అని గ్రామస్తులకు తెలిపారు. ఈ శిబిరం విజయవంతంగా పూర్తి చేసినందుకు ఉద్యాన కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ విద్యా విద్యార్థులకు సర్టిఫికెట్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. విద్య, గ్రామస్తులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అతిగా పురుగు మందులు వాడరాదు

**చిన్నచింతకుంట, ఫిబ్రవరి19 ప్రభాతవార్త:** వరి, మినుము, ఆముదాల పంటలపై అతిగా పురుగు మందులు వాడరాదని పాలెం ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డా. భరత్‌భూషణ్, వ్యవసాయ శాస్త్రవేత్త డా. అర్చనలు రైతులకు సూచించారు. సోమవారం మండలంలోని చిన్నచింతకుంట, ముచ్చింతల, అప్పంపల్లి, తిరుమలాపూర్ గ్రామాల్లో వరి, మినుము, ఆముదాల పంటలను వారు సందర్శించారు. వరిలో ప్రస్తుతం వాతావరణ మార్పుల వల్ల జింకు లోపాన్ని గుర్తించడం జరిగింది. దీని నివారణకు జింక్ సల్ఫేట్ 2 గ్రా/ లీటర్ నీటిలో కలిపి వారానికి రెండుసార్లు, అదేవిధంగా వరిలో కాండం తొలుచు పురుగు నివారణకు కార్టాఫ్ హైడ్రో క్లోరైడ్ 2 గ్రా/ లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని రైతులకు సూచించారు. ఆముదంలో పొగాకు లద్దె పురుగు నివారణకు ఇమమెక్టిన్ బెంజోయేట్ 4 గ్రా/ పది లీటర్ల నీటికి పిచికారి చేయాలన్నారు. ఏఈఓలు శ్రీజ, బి. సంతోష్, హెచ్. రాజేష్‌లు పాల్గొన్నారు.

## వైభవంగా నాగుల విగ్రహాల ప్రతిష్ట

**చిన్నచింతకుంట, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త :** నాగుల విగ్రహాల ప్రతిష్ట భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. సోమవారం మండల కేంద్రంలోని ఒకటవ వార్డులోని పురాతన నాగుల గుట్టలో నాగుల విగ్రహాల ప్రతిష్టను వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. వేద పండితులు యజ్ఞయాగాలు నిర్వహించి నాగుల విగ్రహ ప్రతిష్ట చేశారు. ఈ ప్రతిష్టకు గ్రామంలోని రామ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

# దేశంలో అల్లకల్లోలం తప్ప అభివృద్ధి శూన్యం

**● అబ్కారీ, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు**



మాట్లాడుతున్న అబ్కారీ, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

**అలంపూరు ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** గడిచిన పది సంవత్సరాల నుంచి దేశంలో జరుగుతున్న పరిస్థితులు చూసినట్లయితే అల్లకల్లోలం తప్ప అభివృద్ధి శూన్యమని ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా అన్నట్లుగా ఉంది. మారాల్సిన మార్పు రావాల్సిన అవసరం ఉందని ప్రజాస్వామ్యం కళ్లు తెరవాల్సిన అవసరం ఉందని అన్ని వర్గాల ప్రజల సమైక్యంగా ఉండాల్సిన పరిస్థితి ఉందని అబ్కారీ, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం గద్వాల జిల్లా ఉండవెల్లి మండలం అలంపూరు చౌరస్తాలో పార్లమెంటు ఎన్నికల సన్నాహక సమావేశంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. బిజెపి, బీఆర్ఎస్ పార్టీ నేతలు కాంగ్రెస్ పార్టీ గురించి ఎదో ఎదో మాట్లాడుతున్నారు. ఎందుకు కాంగ్రెస్ పార్టీ ఎంపీలను గెలిపించాలని కోరుతుంది. అంటే ఈనాడు జాతీయ స్థాయిలో ఉన్నటువంటి అప్పటి యుపిఏ చైర్‌పర్సన్ సోనియాగాంధీ, ఈ మధ్యనే రాహుల్‌గాంధీ భారత్ జోడోయాత్రలో భాగంగా కాశీ నుండి కన్యాకుమారి వరకు సుమారు 5000 వేల కిలోమీటర్లు పర్యటించారు. మరి అదే విధంగా న్యాయయాత్రలో భాగగా ఆరు వేల కిలోమీటర్ల దేశం మొత్తం కూడా పర్యటించారు. నెహ్రూ ఇందిరమ్మల కుటుంబం త్యాగాల కుటుంబమని దేశ సమగ్రత దేశ భద్రత కోసం ప్రాణాలు అర్పించిన మహనీయురాలు ఇందిరమ్మ అని రాజీవ్ గాంధీ దేశ ప్రతి ష్ట కోసం ప్రాణాలు అర్పించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. దేశ ప్రజల సుభిక్షంగా ఉండాలనే పార్లమెంటు ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ స్థానాలు ఎంపీ సీట్లు గెలిపించుకోవాలని కాంగ్రెస్ పార్టీ మరోసారి సత్తా చాటాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# భారత కీర్తిని పెంచిన ధీరుడు ఛత్రపతి

**● మాజీ మంత్రి వి. శ్రీనివాస్‌గౌడ్ ● పాలకొండ చౌరస్తా వద్ద శివాజీ విగ్రహావిష్కరణ**



ఛత్రపతి శివాజీ విగ్రహావిష్కరణలో మాజీ మంత్రి వి. శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** భారత కీర్తిని ప్రపంచ దేశాలకు చాటిన ధీరుడు ఛత్రపతి శివాజీ అని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. సోమవారం మహబూబ్‌నగర్ పురపాలిక పరిధిలోని పాలకొండలో ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహ ఆవిష్కరణ చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. ఛత్రపతి శివాజీ, అంబేద్కర్, జ్యోతిభా పూలె, స్వామి వివేకానంద, పండుగ సాయన్న వంటి వారు దేశం గురించి ప్రజల గురించి పోరాటం చేశారని తెలిపారు. ఇలాంటి మహనీయుల విగ్రహాలను చూసి వారిని స్మరించుకోవడంతో పాటు వారి ఆశయాలకు అనుగుణంగా యువత ముందుకు వెళ్లేందుకు అవకాశం ఉందని అన్నారు. శివాజీ విగ్రహం ఏర్పాటుకు పాలకొండ యువత ముందుకు వస్తే బైపాస్‌లో ఏర్పాటు చేస్తే బాగుంటుందని సూచన చేసిన వెంటనే యువత ముందుకు వచ్చి ఏర్పాటు చేసిందని తెలిపారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ నర్సింహులు, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గణేష్, కౌన్సిలర్‌లు నరెందర్, కట్ట రవి కిషన్‌రెడ్డి, వేదావత్, శ్రీనివాసులు, కిశోర్‌కుమార్, సీనియర్ నాయకులు కృష్ణమోహన్, శ్రీనివాస్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, సతీష్, రవికుమార్, చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ



విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

**మూసాపేట, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** మూసాపేల మండలంలోని దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి పర్యటించారు. మండల కేంద్రంలో నిజలాపూర్, జానంపేట, కొమిరెడ్డిపల్లి గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. మూసాపేట ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన విద్యార్థులకు సైకిల్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేశారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన సైన్స్‌ఫెయిర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ సైన్స్ ఫెయిర్ రంగంలో విద్యార్థులు చాలా చక్కటి ప్రతిభ కనబరిచారు. ఇలాంటి కొత్త టెక్నాలజీతో విద్యార్థులు అవగాహన పొంది విద్యపై దృష్టి సారించాలని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విద్య, వైద్యంపై ప్రత్యక్షత విభాగం ఏర్పాటు చేశారని తెలిపారు. విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం పాఠశాలలనుమోడల్ స్కూల్ తరహాలో అభివృద్ధి చేసేందుకే అహర్నిశలు విద్యారంగంపై ప్రత్యేక దృష్టి పెట్టారని అన్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ హైస్కూల్‌లో చదువుకుంటున్న ఇతర గ్రామాల విద్యార్థులకు మొత్తం 128 సైకిళ్లను అందించామని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే జి. మధుసూదన్‌రెడ్డి, గాల్‌రెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, తహసిల్దార్‌బ్రహ్మంగౌడ్, ఏఈ లక్ష్మణ్‌గౌడ్, ప్రభుత్వ పాఠశాలప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మూసాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శెట్టిచంద్రశేఖర్, మాజీ జడ్పీటిసిలుబాల నరసింహులు, రామన్‌గౌడ్, మాజీ ఎంపిపి భగ్గి కృష్ణయ్య, గ్రామ ఉపసర్పంచ్ తాజొద్దిన్, కాంగ్రెస్ పార్టీ మండలయూత్ అధ్యక్షులుతాజొద్దిన్, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు లక్ష్మికాంత్‌రెడ్డి, బి. వెంకటేష్, ఎన్. తిరు పతయ్యగౌడ్, చక్రాపూర్‌లక్ష్మినారాయణ, నారాయణ, నాగన్న, ఖాదర్, సంపత్‌గౌడ్‌లు ఉన్నారు.

## దేశాభివృద్ధికి గ్రామీణ ప్రాంతాలే పట్టుగొమ్మలు

**బిజినేపల్లి, ఫిబ్రవరి 19ప్రభాతవార్త:** దేశాభివృద్ధికి గ్రామీణ ప్రాంతాలే పట్టు కొమ్మలు అని కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల నుంచి వచ్చే నిధులను పల్లెల అభివృద్ధి చేసుకుందామని ఎంపిపి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఖానాపూర్ గ్రామంలో సోమవారం ఎంజిఎన్ఆర్ఈజిఎస్ నిధులతో రూ. 20 లక్షలతో చేపట్టిన ఐదు వందల మీటర్ల సిసి రోడ్ల పనులను ఎంపిపి ప్రారంభించారు. ప్రభుత్వాల ద్వారా వచ్చే నిధులను గ్రామాల్లో అత్యవసరంగా అవరమయ్యే చోట వినియోగించుకుని అభివృద్ధివైపు అడుగులు వేద్దామన్నారు. ప్రధానంగా గ్రామాల్లో త్రాగునీరు సిసి రోడ్లు, డ్రైనేజ్ వీధిలైట్లు పూర్తి చేసుకున్నట్లయితే ఆ గ్రామంలో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించిన వారు అవుతారన్నారు. ప్రభుత్వ అభివృద్ధి పథకాల ద్వారా మంజూరయ్యే పనులను నాణ్యతగా చేపట్టి గ్రామాభివృద్ధికి పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో పిఆర్ ఏఈ రెడ్డప్ప, ఎంపిటిసి సభ్యుడు దారెడ్డి రఘుమారెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ జిల్లె నవీన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మస్కూరి బంగారయ్య, దారెడ్డి హనుమంత్‌రెడ్డి, వంగరామన్‌గౌడ్, చికొంరద రాములు, బొనమోని వెంకటయ్య, జగ్గని రామకృష్ణ, బాలయ్య, శేఖర్, పరశురాములు తదితరులు ఉన్నారు.

## దమాయపల్లిలో హోరెత్తిన శివనామస్మరణ

**కోయిల్‌కొండ, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** మండల పరిధిలోని దమాయపల్లి గ్రామంలో సోమవారం నిర్వహించిన ద్వాదశి జ్యోతిర్లింగాల గ్రామ పూజ శివ నామస్మరణతో హోరెత్తిపోయింది. ద్వాదశి జ్యోతిర్లింగాల మహా పడిపూజ కార్యక్రమం అంగరంగ వైభవంగా కన్నుల పండుగలా కొనసాగింది. మెట్ల పూజను అలంకార ప్రాయంగా తీర్చిదిద్ది పూలతో అలంకరణ చేశారు. ఈ కార్యక్రమానికి శివస్వాముల గురుస్వామి కనాయపల్లి శివకుమార్ ముఖ్య అతిథిగా హాజరై పూజా కార్యక్రమాలు గావించి స్వామివారికి నైవేద్యం సమర్పించి అభిషేకం చేశారు. శివస్వాములు నిర్వహించిన ద్వాదశి జ్యోతిర్లింగాల మహాపడిపూజ కార్యక్రమం శోభాయమానంగా ముందుకు సాగింది. కార్యక్రమానికి మండలంలోని శివస్వాములే కాకుండా ఇతర మండలాల నుంచి శివస్వాములు భారీగా హాజరై స్వామివారి సేవలో పాల్గొని భజన సంకీర్తనలతో ఆడిపాడుతూ ముందుకు సాగారు. రాత్రికి నందికోల సేవ, అగ్నిగుండా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో గురుస్వాములు హోటల్ యాదయ్య, జి. వీరేష్, పారుపల్లి రవికుమార్, ఇబ్రహీంనగర్, నాగరాజు గౌడ్, దమాయపల్లి సత్యం, కృష్ణప్రభ, శివస్వాములు జి. రాములు, హర్షవర్ధన్, కృష్ణ, భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్నల్ మార్కుల పరిశీలన

**చిన్నచింతకుంట, ఫిబ్రవరి 19ప్రభాతవార్త :** 10వ తరగతి విద్యార్థుల ఇంటర్నల్ మార్కుల పరిశీలన చేశారు. సోమవారం మండలంలోని ఆయా జడ్పీ ఉన్నత పాఠశాలలతోపాటు గౌతమ్ మోడల్, కస్తూర్బా గాంధీపాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల ఎస్ఏ 1, ప్రాజెక్టు వర్క్, నోటుపుస్తకాల వాటిపై 20 ఇంటర్నల్ మార్కులపరిశీలన నిర్వహించారు. జిహెచ్ఎంమురళీకృష్ణ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం ఇంటర్నల్ మార్కులను పరిశీలించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం ఎస్ .సుధాకర్‌రెడ్డి, లక్ష్మికాంత్, శ్రీనివాసులు, హేమలత, విజయకుమార్, బాలస్వామితో పాటు సిఆర్పి విజయసింహ పాల్గొన్నారు.

## చరిత్రకు సజీవ సాక్ష్యాలు పురాతన నాణ్యాలు

**ఆకట్టుకున్న ప్రపంచ దేశాలు నాణేల ప్రదర్శన**

**చిన్నచింతకుంట, ఫిబ్రవరి19 ప్రభాతవార్త:** చరిత్రకు సజీవ సాక్ష్యంగా పురాతన నాణేలు నిలుస్తాయని విద్యుత్‌శాఖ విశ్రాంతి ఉద్యోగి నస్కంటి నాగభూషణం అన్నారు. జర్మన్, జపాన్, ఇండోనేషియా, పాకిస్తాన్ వంటి ప్రపంచ దేశాల నాణేలను తాను గత పదిహేనేళ్లుగా సేకరించి పాఠశాలల్లో ప్రదర్శనలు ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నట్లు నాగభూషణం తెలిపారు. సోమవారం ఉమ్మడి మండల పరిధిలోని అప్పంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అపూర్వ ప్రాచీన నాణేల ప్రదర్శనతో పాటు సముద్రాల్లో దొరికే అరుదైన శంఖులు, ముత్యాలు, గవ్వలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా రాజుల కాలంనాటి అరుదైన నాణేలను ఈస్టిండియా కంపెనీ ముద్రించిన నాణేలను ప్రదర్శనలో చూసి విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు ఆశ్చర్యానికి గురయ్యారు. గడిచిన చరిత్రకు సాక్ష్యాలుగా నేటి తరానికి చూపిస్తూ అవగాహన కల్పిస్తున్న విశ్రాంత నస్కంటి నాగభూషణం కృషి కృషి అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవిశంకర్ అన్నారు. పదవి విరమణ పొందిన ఉద్యోగి ఎంతో శ్రమకోరుస్తూ ప్రపంచ దేశాల నాణేలను ప్రదర్శించి విద్యార్థులకు విలువైన చారిత్రక సమాచారాన్ని అందించాని హెచ్ఎం అన్నారు. ఉద్యోగి నాగభూషణంను పాఠశాల ఉపాధ్యాయ బృందం గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించారు. ప్రపంచ దేశాల నాణాల ప్రదర్శన విద్యార్థులను ఎంతో ఆకట్టుకుంది. గ్రామ మాజీ సర్పంచ్ సువర్ణ అశోక్‌రెడ్డి, ఎంపిటిసి నెల్లి మనోహర్‌రెడ్డి, మన్యంగౌడ్, శాంతిరెడ్డి, శ్రీగురు భూపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు గుముడాల చక్రవర్తిగౌడ్, ఎల్లయ్య, శ్రీనివాసులు, ఆంజనేయులు, పద్మజ, అనురాధ, సుశీల పాల్గొన్నారు.

## దొరసాని ఇంట్లో దొంగతనం

**పది తులాల బంగారం, కేజీ వెండి, రూ.లక్ష నగదు అపహరణ**

**గోపాలపేట, ఫిబ్రవరి 19, ప్రభాతవార్త:** ఓ ఇంట్లో భారీగా చోరీ జరిగి 10 తులాల బంగారం, 1 కేజీ వెండి, రూ లక్ష నగదును అపహరించిన సంఘటన వనపర్తి జిల్లా గోపాలపేట మండల కేంద్రంలోని దొరసాని ఇంట్లో చోటుచేసుకుంది. డీఎస్పీ వెంకటేశ్వర్లు సిఐ నాగభూషణం ఎస్సై హరిప్రసాద్ లు సంఘటనకు సంబంధించిన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గోపాలపేట సంస్థాన దిశలైన రాణి రంగనాయకమ్మ కోడలు భారతమ్మ పురాతనమైన బంగ్లా శిథిలావస్త కు చేరడంతో బస్టాండ్ సమీపంలో వారి సొంత పురంలోనే కొత్త భవనం నిర్మించుకున్నారు. కాగా భారతమ్మ పంటి నొప్పి, అనారోగ్యంతోబాధపడుతుంది. దీంతో ఈ నెల5న యూఎస్ఏ అమెరికా లో ఉన్న భారతమ్మ కూతురు మాధురి సొంత గూటికి చేరుకుంది. తన తల్లి పంటి నొప్పితో బాధపడుతుందని 16న శుక్రవారం మహబూబ్‌నగర్ ఎస్వీఎస్ ఆసుపత్రిలో చికిత్స చేయించి ఆదివారం ఇంటికి తిరిగి వచ్చారు. కూతురు మాధవి ఇంట్లోకి వెళ్లి బీరువా వంక చూసింది. బీరువా తలుపు తెరుచుకొని ఉండటంతో ఇల్లంతా గమనించింది. ఇంట్లో డైనింగ్ టేబుల్ పై రెండు కత్తులు కనిపించాయివెంటనే తన ఇంట్లో దొంగలు పడ్డారని గుర్తించడం మాధురి బీరువా వెతికింది బీరువాలో ఉన్న 10 తులాల బంగారం. ఒక కేజీ వెండి. లక్ష రూపాయల నగదు కనిపించక పోవడంతో వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు డీఎస్పీ వెంకటేశ్వర్లు సిఐ నాగభూషణం ఎస్సై హరిప్రసాద్‌లు పోలీస్‌బాలగాలతో దొరసాని ఇంటికి వచ్చారు. ఇల్లంతా గాలించారు. క్లోజ్ టీంను రప్పించి విచారించారు. అదేవిధంగా ఎస్సై హరిప్రసాద్ డాగ్‌స్క్వేర్లుతో చుట్టు పక్కల గాలించారు. డీఎస్పీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చోరీకి పాల్పడిన వ్యక్తులను వెంటనే పట్టుకుంటామని బాధితురాలికి తెలిపారు.

## చిన్నారుల కంటి సంరక్షణకు విటమిన్ ఏ పరిష్కారం

**బిజినేపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** మానవ శరీరంలో కళ్ళు అత్యంత ప్రాధాన్యమని, కంటి సంరక్షణకు విటమిన్ ఏ తోడ్పాటు అవుతుందని లట్టుపల్లి వైద్యాధికారి డా. బి. ఆలోచన అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు ఈ నెల12 నుంచి సోమవారం వరకు 9 నెలలు పూర్తయిన వారినుండి ఐదు సంవత్సరాలలోపూ పిల్లలకు ప్రత్యేకంగా విటమిన్ ఏ ద్రావణాన్ని పంపిణీ చేస్తున్నామని తెలిపారు. మంగనూరు గ్రామంలో 4వ అంగన్‌వాడి కేంద్రంలో విటమిన్ ఏ ద్రావణం పంపణీ కార్యక్రమాన్ని ఆరోగ్య పర్యవేక్షకులు కె. కిష్టమ్మ చిన్నారులకు విటమిన్ ఏ పంపిణీ చేశారు. అంధత్వ నివారణకు, రేచీకటి రాకుండా ఉండుటకు, బైటాట్ మచ్చులు, దృష్టిలోపం నివారణకు, చిన్ననాటి నుండి విటమిన్ ఏ కలిగిన ఆహార పదార్థాలను నిత్య భోజనంలో తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు. లట్టుపల్లి ఆరోగ్య కేంద్రం పరిధిలోని మంగనూరు, గంగారం, లట్టుపల్లి, ఎర్రకుంట తండాలకు సంబంధించి అన్ని పాఠశాలలో ఇంటింటా అర్హులైన చిన్నారులను గుర్తించి, వారికి ఆరోగయ సిబ్బంది ఆశా కార్యకర్తల ద్వారా విటమిన్ ఏ ద్రావణం పంపిణీ చేశామని తెలిపారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు టి. యాదగిరి, పి. పద్మ, జ్యోతి, అంగన్‌వాడి కార్యకర్త సుగుణమ్మ, మమత, ఆశా కార్యకర్తలు శారద, అనిత, బాలమణి, కృష్ణవేణి, నాగమ్మ, పద్మ చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## సంవత్సరాలు గడిచిన అందని పరిహారం

**పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టులో ముంపుకు గురైన బండరావి పాకుల గ్రామం**



ధర్నా చేస్తున్న బండరావిపాకుల బాధితులు

**రేవల్లి, ఫిబ్రవరి19, ప్రభాతవార్త:** రేవల్లి మండల పరిధిలోని ఏదుల పాలమూరు రంగారెడ్డి శ్రీ వీరాంజనేయ ప్రాజెక్టులో ముంపునాకు గురైనటువంటి బండరావిపాకుల గ్రామమైన కలెక్టర్ మరియు అధికారుల తీరు కు నిరసన 36 నెలలుగా తిరుగుతున్న పునరావాసం అమౌంట్ ఇవ్వడం లేదు కొంతమంది వ్యక్తులకు అర్హత లేకపోయినా వాళ్లకు లమౌంట్ ఇస్తారు మాకు అర్హత ఉన్న ఇవ్వరు మేము 36 నెలలుగా కలెక్టర్ ఆఫీస్ చుట్టూ తిరిగిన మాకు అమౌంట్ ఇవ్వడం లేదుజ2019 సంవత్సరంలో మా పేర్ల మీద రిలీజ్ అయిన అమౌంటును నాలుగు సంవత్సరాలుగా ఆ బాధితునికి అమౌంట్ ఇవ్వడం లేదు. మా దగ్గర అన్ని ప్రూఫ్స్ ఉన్న ఇవ్వడం లేదు. మా సిఫామ్ గ్రామపంచాయతీ దగ్గర నుంచి ఎవరు మాయం చేశారు దానిమీద ఎంక్వయిరీ చేయాలి. 36 నెలలుగా మేముమా పురావాసంఅమౌంట్ కోసం తిరుగుతున్న మాఅమౌంట్ ఇవ్వడం. లేదు ఇన్నిరోజులు తిరిగిన అధికారులు పట్టించుకోవడం లేదు అధికారుల మీద చర్యలు తీసుకోవాలి. మాకుఇప్పటి వరకుప్లాట్లుఇవ్వలేదు పునరావాసం అమౌంట్ ఇవ్వలేదు మేము ఇంకా పాత విలేజ్ లో ఉంటున్నం పాత విలేజ్లో దొంగల బెడదఉంది మాకుప్లాట్లుపునరావాసంఅమౌంటు వచ్చేవరకు భద్రత కల్పించాలి.

## పల్లె ప్రకృతి వనంలో బోరు డ్రిల్లింగ్



బోరు డ్రిల్లింగ్ పనులు చేస్తున్న దృశ్యం

**వెల్దండ, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** మండల పరిధిలోని తిమ్మినోనిపల్లి గ్రామంలో ఎంపీటీసీ నిధుల నుంచి ఎంపీటీసీ గుత్తి వెంకటయ్య రూ. 2లక్షలు వెచ్చించి పల్లె ప్రకృతి వనంలో బోరు డ్రిల్లింగ్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ వెంకటయ్య మాట్లాడుతూ ఎంపీటీసీ నిధుల నుంచి పల్లె ప్రకృతి వనంలో బోరు పనులు ప్రారంభించడంతో ప్రకృతి వనంలో పెరిగే మొక్కలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నవనీత, నాయకులు తిరుపతిరెడ్డి, రాంచందర్, బాలకృష్ణ, సుబ్బయ్య, శ్రీరాములు, కృష్ణయ్యతో పాటు తదితరులు ఉన్నారు.

## పాడి పశువులకు రోగ నిరోధక టీకాలు తప్పనసరిగా వేయించాలి



జెర్సీ ఆవులకు టీకాలు వేస్తున్న దృశ్యం

**వెల్దండ, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** మండల పరిధిలోని తిమ్మినోనిపల్లి గ్రామంలో జెర్సీ ఆవులకు రోగ నిరోధక టీకాలను పశువైద్యులు శ్యాం సుందర్ టీకాలను అందించారు. ఈ సందర్భంగా వైద్యులు శ్యాంసుందర్ మాట్లాడుతూ జెర్సీ ఆవులు 3 నెలల దాటిక దూడలకు డైలేరియా రోగ నిరోధక టీకాలు ఇస్తున్నామని, ఈ అవకాశాన్ని జెర్సీ ఆవులు కలిగిన రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది నరేష్‌రెడ్డి, రియాజ్, నరసింహ, గోపాల్ మిత్రలు, బాలు, విశాల్, సాయి బాబాతో పాటు రైతులు తదితరులు ఉన్నారు.

## బహుజన రాజ్యస్థాపకుడు శివాజీ మహరాజ్



ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

**బిజినేపల్లి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** గంగారం ఉన్నత పాఠశాలలో ఛత్రపతి శివాజీ మహరాజ్ 394వ జయంతి వేడుకలను ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీధర్, ప్రజా వాగ్గేయకారుడు రాజారామ్ మాట్లాడుతూ భారతమాత ముద్దుబిడ్డ బహుజనుల స్ఫూర్తిదాత జాతి గర్వించదగ్గ నేత భారతదేశం గర్వించదగిన మహత్తర పోరాట యోధుడు శివాజీ మహరాజ్ అన్నారు. కార్యక్రమలో పాఠశాల ఉపాధ్యాయులు సురేష్, రత్త శేఖర్, రాజప్ప, యాకూబ్ అలీ, మహమ్మద్, కుర్మయ్య, ప్రకాష్‌రావు, ఇందుమతి, ఊర్మిళ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**కల్వకుర్తి, ఫిబ్రవరి 19 ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణంలోని శివాజీ చౌరస్తాలో సోమవారం భారత మాత ముద్దుబిడ్డ, ధైర్యానికి, దేశభక్తి, ధీరత్వానికి, దైవభక్తికి మారుపేరుగా నిలిచిన ధీరుడు చత్రపతి శివాజీ మహరాజ్ అని విగ్రహ కమిటీ అధ్యక్షులు పురం శేఖర్ అన్నారు. చత్రపతి శివాజీ మహరాజ్ జయంతి వేడుకలను పురస్కరించుకొని కల్వకుర్తి పట్టణంలోని శివాజీ చౌక్‌లో ఆయన చిత్రపటానికి పురం శేఖర్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు వివేకానంద, రవిగౌడ్, బొట్టురాజు, నరేష్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## ఎదురెదురుగా వస్తున్న వాహనాలు ఢీ

**-నలుగురి పరిస్థితి విషమం**



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి19 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ మున్సి పాలిటి పరిధిలోని మంతటి గడ్డ సరస్వతి టెంపుల్ సమీపంలో కారు భీభత్సం సృష్టించింది. ఈ ఘటనకు సంబంధించి ఎస్ఐ గోవర్ధన్ తెలిపిన వివరాల మేరకు తెల్కపల్లి నుంచి నాగర్‌కర్నూల్‌కు వస్తున్న క్రేటా కార్ టీఎస్31 ఎఫ్7470 ఎదురుగా వస్తున్న రెండు బైక్‌లపైకి అత్యంత వేగంగా దూసుకెళ్లడంతో నలుగురు వ్యక్తులు తీవ్ర గాయాల పాలయ్యారు. క్షతగాత్రులు తెల్కపల్లి మండలం కార్వంగ గ్రామానికి చెందిన విజయేందర్‌రెడ్డి, అతని భార్య మంజుల, నారాయణపేట జిల్లా ఊట్కూరు మండలం నిడుకుర్తి గ్రామానికి చెందిన రవికుమార్, పి. జనా ర్ధన్‌లు దైవదర్శానానికి శ్రీశైలం వెళ్తుండగా ఎదురు గా వచ్చిన వాహనం బలంగా ఢీకొట్టడంతో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొనిగాయపడిన వారిని నాగర్‌కర్నూల్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘ టనపై ఇంకా ఎవరు ఫిర్యాదు చేయలేదని, ఫిర్యాదు చేసిన తర్వాత కేసు దర్యాప్తు చేస్తామని ఎస్ఐ దామోదర్ తెలిపారు.

